సంపుటం 11 సంచిక 330 100969 స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

13—12—1958 హైదరాబాద్ శనివారం

సంపాదకుడు: ఎన్. సరోత్తమరెడ్డి ఎం.ఏ. 14 పేజీలు 7 నయాపైసలు

అఖిలభారత చేతివృత్తుల వారోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 12: ఈనెల 18వ తేదీ నుండి నాల్గవ అఖిలభారత చేతివృత్తుల వారోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా జరుపబడుచున్నది. ప్రధానంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, వరంగల్, మహబూబునగరం, అనంతపురం, ఏలూరు, కరీంనగర్, చిత్తూర్, నిర్మల్ లలో ఇది జరుపబడగలదు.

రాష్ట్ర రాజధానిలో ఎగ్జిబిషన్ మైదానమందు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చేతివృత్తుల వారోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ చేతివృత్తుల ప్రదర్శన ఖాదీని వాణిజ్య పరిశ్రమల శాఖ నిర్వహిస్తున్నది. ముఖ్యమంత్రి మరియు చిన్నతరహా పరిశ్రమల మంత్రి అనగాని భగవంతరావుగారు వారోత్సవ ప్రాధాన్యాన్ని వివరిస్తూ సందేశాల ఇచ్చారు.

బ్లాక్‌ల అలాట్‌మెంట్‌లో వివక్షత

హైదరాబాదు, డిసెం 12: ఎన్.ఇ.ఎస్. బ్లాకుల అలాట్‌మెంట్‌లో కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లువచ్చిన నియోజకవర్గాలకు తర్జీహిస్తూ ప్రభుత్వం పక్షపాతాన్ని ప్రదర్శిస్తున్నదని చేయబడిన ఆరోపణను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనమండలిలో ఖండించారు. జిల్లా కలక్టర్లతో సంప్రదించి ఈబ్లాకులు అలాట్ చేయబడుతవని ఈ సందర్భంగా వివిధాంశాలు దృష్టిలోనికి తీసుకొనబడుతవని ప్లానింగ్ మంత్రి ప్రధాన కార్మిక మంత్రి డి. సంజీవయ్య అనుబంధప్రశ్నలకు సమాధానమిచ్చారు లాకమిషన్ సిఫారసు దృష్ట్యా హైకోర్టు జడ్జీల నియామకానికి తగు విధంగా సిఫారసుల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరినదా? అని ఒకరు అడుగగా లేదన్నారు ముఖ్యమంత్రి.

బియ్యం సేకరణ ధరల హెచ్చింపు కేంద్ర ప్రభుత్వ నిరాకరణ

పూర్వము నిర్ణయించిన ధరలే సబబైనవని కేంద్ర ఆహారమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 12

ఆంధ్రప్రాంతంలో కేంద్రం సేకరించే బియ్యంధర ఏమాత్రం పెంచబడదనీ మునుపు నిర్ణయమైన ధరకే కేంద్రం మిగులు జిల్లాలనుండి బియ్యం సేకరిస్తుందనీ యీవేళ లోకసభలో శ్రీ రామిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ కేంద్రాహారమంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కావించిన అభ్యర్థనలను, అన్ని ఇతర విషయాలనూ బాగాపరిశీలించిన తరువాతనే కేంద్రం యీ నిర్ణయం తీసుకున్నట్లాయన వెల్లడించారు.

బహిరంగ మార్కెటులో కేరళ ప్రభుత్వం బియ్యంకొనడానికి స్వయంగా సంసిద్ధ పడుతున్నప్పుడు కేరళ రాష్ట్ర సౌకర్యంకోసమని గిట్టుబాటు కాని ధరకు ఆహార ధాన్యాలు సేకరించి ఆంధ్ర రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడమే కేంద్రప్రభుత్వ విధానమా అని ఆచార్య ఎన్. జి. రంగా ప్రశ్నించారు. దానికి జవాబిస్తూ ఆహార మంత్రి శ్రీ ఎ. పి. జైన్ ఫలానా ప్రభుత్వానికి మాత్రమే బియ్యం అమ్మాలని రైతులను కట్టడిపరచడం ప్రభుత్వ విధానం ఎన్నడూ కాదనీ ఆంధ్రలో బియ్యం సేకరించాలని కేంద్రం తలపెట్టిందనీ ఆసేకరణకు ఒక ధరకు నిర్ణయించి అధరప్రకారమే బియ్యం సేకరించడానికి కొనసాగించ నిశ్చయించి కొనసాగిస్తున్నదనీ అన్నారు.

వేలటన్నుల బియ్యం సేకరణ

శ్రీ ఎన్. వి. పరులేకర్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జైన్ 1957 ఆగస్టు 12నుండి 1958మార్చి 31వరకు ఆంధ్రప్రాంతపు నాలుగు కోస్తాజిల్లాల నుండి కేంద్రం దాదాపు 2 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించిందని చెప్పారు.

సేకరణ పద్ధతి

అయితే నాలుగు కోస్తాజిల్లాల నుండి ప్రస్తుతం బియ్యం సేకరణను ప్రభుత్వం ఆపించా, అందుకు కారణాలేమిటి అని శ్రీ పరులేకర్ తిరిగి ప్రశ్నించారు.

ధాన్యసేకరణకు ఇప్పుడేఉత్తర్వులు మాత్రం ఇవ్వబడలేదనీ మిల్లర్లవద్ద తగినన్ని స్టాకులు ఉండి వారు ఆస్టాకుల్ని ప్రభుత్వానికి అమ్మజూపనప్పుడే సేకరించడం అంటూ ప్రభుత్వం వూనుకుంటుదనీ శ్రీ జైన్ జవాబిచ్చారు.

ఉపసంహారణ కారణం

శ్రీ టి. పి.ఎస్. మీనన్: ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు నాలుగు ఆంధ్ర కోస్తాజిల్లాల్లోని బహిరంగ మార్కెటుల్లోను బియ్యం లభిస్తున్నాయా? అలా లభించేట్లయితే మార్కెట్ నుండి కొనకుండా సేకరించేవని ఎందుకు పెట్టుకొన్నారు?

శ్రీ జైన్: కేంద్రం బహిరంగ మార్కెటునుండికొనడంలేదు. ఎప్పుడు కేంద్రం బియ్యాన్ని కొన్నప్పటికీ సీలింగ్ ధరకే కొంటుంది. కేరళ ప్రభుత్వం కొంత బియాన్ని కొనదలచిందనుక కేంద్రం ఉపసంహరించుకుంది. వాళ్లకుఅవకాశం ఇవ్వాలనుకున్నాం.

శ్రీ పున్నూస్: కోస్తాజిల్లాలనుండి బియ్యం కొనేందుకు కేరళ ప్రభుత్వం కేంద్రానుమతి అడిగితే నిరాకరించబడిందా?

శ్రీ జైన్: దక్షిణాహారమండలంలో బియ్యం రవాణాకు ఎట్టినిర్బంధాలూ లేవు కాబట్టి ఏప్రభుత్వంగానీ అనుమతి అభ్యర్థించే మాటేరాదు.

రాబీపంట ప్రోత్సాహకరం

రాబీపంటను గురించిన ఉద్యమం ప్రారంభించిన శిరాష్ట్రాలూ చక్కగా కేంద్రంతో సహకరించాయని నేడు లోకసభలో మరోప్రశ్నకు జవాబిస్తూ ఆహారమంత్రి శ్రీ జైన్ చెప్పారు. వ్యవసాయానికి కొన్ని రాష్ట్రాలు తక్కువ ప్రాధాన్యం ఇచ్చాయని ఇటీవల ఒక ప్రసంగంలో మీరు ఆరోపించారా అని శ్రీహేంకారువా ప్రశ్నించగా శ్రీజైన్‌పై జవాబిచ్చారు.

ఫెర్టిలైజర్ల అక్రమ వ్యాపారం

ప్రొ॥ రంగా: రైతులకిచ్చే ఫెర్టిలైజర్ల ధర ఎంతశాతం పెరిగింది? సరిగా ఆ ఎరువులు దొరకక ఫెర్టిలైజర్లబ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

డిప్యూటిఆహారమంత్రి శ్రీకృష్ణప్ప: ఫెర్టిలైజర్లధరలు పెరుగలేదు. రైతులు అడిగినంత ఇవ్వజాలముగాని 55శాతం డిమాండ్లు మాత్రం అంగీకరింపబడుతున్నాయి. విదేశీ మారక ద్రవ్యం ఇబ్బందివల్ల అధికంగా ఫెర్టిలైజర్లు దిగుమతి చేసుకోజాలనందున యీ పరిస్థితి ఏర్పడింది.

ప్రొ॥ రంగా: మరి విత్తనాలు ఫెర్టిలైజర్లు కొరతగా ఉన్నాయని ప్రభుత్వమే ఒప్పుకుంటున్నప్పుడు ఇక రాబీ ఉద్యమం వల్ల అధికోత్పత్తి అసలు జర్గుతుందా?

శ్రీ జైన్: ఉన్నసంపత్తి నిసౌకర్యాలను వినియోగించి అధికోత్పత్తిసాధించడమే రాబీ ఉద్యమం ఉద్దేశం. ఈ మధ్య అకృషి జరిగింది.

శ్రీ ఫిరోజ్ గాంధీ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ జైన్ గత సంవత్సరం 3 లక్షల మణుగుల విత్తనాలుమాత్రమే సప్లయి చేయబడగా యీ యేడు 9 లక్షల మణుగుల విత్తనాలను కేంద్రం సప్లయి చేసిందన్నారు.

రాబీ ఉద్యమ రాష్ట్రాలు

శ్రీ హెచ్. సి. మధూర్ మరి ఆర్గురు వేసిన మరోప్రశ్నకు శ్రీజైన్ జవాబిస్తూ రాబీ ఉద్యమం ప్రారంభించిన రాష్ట్రాలనుండి ఇప్పటివరకూ ప్రగతి నివేదికలు చేరలేదన్నారు. ఉద్యమం ప్రారంభమైన రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, బిహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, మైసూరు, పంజాబ్, రాజస్థాన్, యు-పి, ఢిల్లీకేంద్రపాలిత ప్రాంతం. గోధుమ, జార్లీ, శనగ, రాబీ తొన్న యీ ఉద్యమం క్రింద పండించడానికి నిర్ణీతమయ్యాయి. మిరో రెండు మూడు వారాలలో నాట్లన్నీ పూర్తయి ప్రథమదశ ముగియగలదనికూడా శ్రీ జైన్ అన్నారు.

ఆర్థిక సహాయం

రాబీఉద్యమంకోసం దాదాపుఅన్ని రాష్ట్రాలూ కేంద్రం నుండి ఆర్థికసహాయాన్నికోరాయనిగత అక్టోబరులో జరిగిన రాష్ట్రాల వ్యవసాయశాఖలడైరెక్టర్ల సమావేశంలో యీ డిమాండ్లు సమాలోచింపబడ్డాయనీ స్వల్పవ్యవధి ఋణాలుశాఖ సబ్సిడీలను ఋణాలను యీ యేడాది ప్రణాళిక కేటాయింపునుండే రాష్ట్రాలు భరిస్తాయని అప్పుడు అంగీకరింపబడిందనీ డిప్యూటీ ఆహారమంత్రి శ్రీ కృష్ణప్ప తెలియజేశారు.

శ్రీ జైపాల్‌సింగ్ యీ రాబీ ఉద్యమంఖర్చు ఎంత ఉంటుంది, దీని వల్ల లాభాలకూ ఖర్చుకూ సరిపోతుందా అని ప్రశ్నించారు. జవాబిస్తూ శ్రీ కృష్ణప్ప అదనపు ఖర్చు చాల తక్కువేనని చెప్పారు.

శ్రీ టి. సి. ఎన్. మీనన్: ఈమధ్య వర్షం, గృహ నిర్మాణం, పప్పుయిలు శాఖ క్రింద ఉద్యాన వనాల నిర్వహణకై కోటి రూపాయల విలువగల ఫెర్టిలైజర్లు తెప్పించాలని ఒక సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న మాట నిజమేనా?

శ్రీ జైన్: ఆ విషయం నాకు తెలియదు, ఆ మంత్రిత్వశాఖనే అడగండి.

హైదరాబాద్, డిసెం 12

కేరళ గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుగారు ఐదురోజుల మకాంకై ఇక్కడికి వచ్చారు. వీరు సంస్కృత విద్యా కౌన్సిల్ నిర్వహించే సంస్కృత కళాశాలను ఇతర సంస్థలను దర్శిస్తారు. ఇక్కడికి 25 మైళ్ళదూరములోగల తమ స్వగ్రామమగు బూర్గులలో సంస్కృత పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

సంచార సైనిక న్యాయ స్థానాలు

ఢాకా, డిసెం 12

ఏవైనా నేరంఆరోపింపబడిన వ్యక్తిని విచారించుటకుగాను తూర్పు పాకిస్తాన్‌లో ప్రత్యేక సంచార సైనికన్యాయస్థానాలు ఏర్పరచబడినవి.

ఇట్టి కోర్టుల నిర్మాణానికి మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ మేజర్ జనరల్ ఉమాల్ ఖాన్ ఉత్తర్వు చేశాడు. ఈ రాష్ట్రంలోని మూడు విడిజన్‌లు ఢాకా, చిట్టాగాంగ్, రాజషాహిలకు మూడు సంచార సైనికన్యాయ స్థానాలు ఏర్పరచబడినవి.

రాష్ట్రేతర పరిశ్రమలపై ప్రభుత్వ పెట్టుబడులు

క్రమంగా ఉపసంహరించి స్థానిక పరిశ్రమల అభివృద్ధికి వినియోగించాలని సలహా

హైదరాబాద్, డిసెం 12

ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్‌కమిటీ 1953-54 సంవత్సరపు రిపోర్టులో పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం కొన్ని పారిశ్రామిక సంస్థలను ప్రయివేటు పారిశ్రామికవేత్తల హస్తగతం చేయడాన్ని విమర్శించినది.

ఈకమిటీ చైర్మన్ పి. సుందరయ్య ఈరిపోర్టును నేడు శాసనసభకు అందిచ్చారు. రాష్ట్రఆర్థికమంత్రి ఈకమిటీకి ఎక్స్‌అఫీషియో మెంబరు. శాసనమండలికి గూడా ఈ కమిటీ రిపోర్టు సమర్పించనైనది

ప్రభుత్వం ఈపరిశ్రమల ప్రారంభించి వానిని సమర్థవంతంగా నిర్వహించుటకు కృషిచేసేబదులు తక్కువ రేటుకు ప్రయివేటుపారిశ్రామికవేత్తలకు స్వాధీనంచేయడం సబబుకాదని రాష్ట్రప్రభుత్వం వీటి నిర్వహణ చేతగాదని తలచినచో కేంద్రప్రభుత్వానికి వానిని అప్పగించిన బాగుండేదని రిపోర్టులో అభిప్రాయమివ్వనయినది.

పూర్వ హైదరాబాద్ ప్రభుత్వము అల్విన్ మెటల్ వర్క్స్, ఆస్బెస్టస్ సిమెంట్ ప్రొడక్ట్సు, సిర్ సిల్క్, సిర్ పూర్ పేపర్ మిల్లులను ప్రయివేటు వ్యాపారస్తులకు స్వాధీన పరచినది. రాష్ట్రపు ఆవలి పరిశ్రమలపై ఈప్రభుత్వము రు 80 కోట్లను వెచ్చించినదని వానిని క్రమంగా ఉపసంహరించి రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికి వెచ్చించడం తగునని గూడా ఈ నివేదికలో పేర్కొనబడినది.

బెయిలుపై విడుదలకు ఉత్తర్వు

సోషలిస్టు ఎం.ఎల్.ఎ. గోపిడి గంగారెడ్డి తదితరుల కేసులో

హైదరాబాదు, డిసెం 12

నిజామాబాదు సెషన్స్‌జడ్జివద్ద దొమ్మి మరియు హత్యకేసు సందర్భముగా విచారణలోఉన్న సోషలిస్టు ఎం.ఎల్.ఎ. గోపిడి గంగారెడ్డి మరి నలుగురిని బెయిలుపై విడుదల చేయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుజడ్జి రంగనాథం చెట్టియార్ ఆదేశించారు.

---

175 గంటల స్పిన్నింగ్

హైదరాబాదు, డిసెం 12

22 సంవత్సరాలవయస్సుగల స్పిన్నర్ అఫ్సర్ ఖాన్ నేడు 154 గంటల నిర్విరామ స్పిన్నింగ్‌ను పూర్తిచేశాడు.

ఈతనుఇంకా స్పిన్నింగ్ చేసికలకత్తా భోపాల్‌లలో సాధించిన 175 గంటల రికార్డును అధిగమించ కృషిచేస్తున్నాడు. రేపుమధ్యాహ్నంతో 175గంటలు పూర్తికాగలదు.



ఈమధ్య జరిగిన హైదరాబాద్ జిల్లా ఇరిగేషన్ మహాసభకురాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె.వి. నరసింగరావుగారు ప్రారంభోత్సవం చేశారు. వేదికపై హోంమంత్రి కొండా వెంకట రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ తదితరులు కలరు.

ఆహారధాన్యాల ధరల పెరుగుదల నిరోధం

ప్రభుత్వ అశక్తతతపై శాసన మండలిలో తీవ్ర విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 12

ప్రభుత్వం ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించలేక పోతున్నందుకు నేడు రాష్ట్రశాసన మండలిలో సభ్యులు విమర్శించారు.

గత సోమవారం వ్యవసాయ మంత్రి చేసిన ప్రకటనపై నేడు శాసనమండలి ఆహార పరిస్థితిని చర్చించినది,

ఆహారమంత్రి ఎప్పుడూ మిల్లర్‌లు ధాన్యంధాచి అధికలాభాలను ఆర్జించే వారిని వెనుకవేసుకొని వస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని ప్రతిపక్షనాయకుడు మఖ్దూమ్ మొహియొద్దీన్ విమర్శించారు.

మధ్యదళారులనుండి అటురైతులు ఇటు బీదప్రజలు దోపిడి చేయబడకుండా ఉండుటకై ప్రభుత్వం పంటల కోత సమయంలోనే వ్యవసాయదార్ల నుండి సరసమయిన ధరలకు ధాన్యాన్ని కొని వినిమయదారులకు సరఫరా చేయాలని వీరు వాదించారు.

జె రఘోత్తమరెడ్డి ఆ. బ్రహ్మయ్య ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని సమర్థించారు. ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు ద్రవ్యోల్బణ పరిస్థితులు కారణమని రైతులకు వారి శ్రమకు తగినప్రతిఫలంముట్టాలని గుర్రిల్లకొరకు జాతునుకోసే విధానం పనికిరాదని అన్నారు-

చర్చకు ఆహార వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సమాధానమిస్తూ ప్రభుత్వం పంటల కోతసమయములో రైతులనుండి ధాన్యాన్నికొని ఆహార ధాన్యపు టోకు వ్యాపారాన్ని నిర్వహించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదన్నారు. ధరపై పూర్తి కంట్రోలును విధించడం వలన చిక్కులు ఏర్పడగలవని ఆశించారు.

ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు ఉత్పత్తి వ్యయం పెరుగడమే కారణమనీ, భూమిశిస్తుపై సర్‌ఛార్జీ, సెంట్రల్ ఎక్సయిజు మొదలగు కొత్త పన్నులు వ్యవసాయదారులు భరింపవలసి వస్తున్నదనీ, రైతులకు వారు పండించే ధాన్యానికి సరసమయిన ధర లభించాలనీ శ్రీ తిమ్మారెడ్డి వాదించారు. కంట్రోళ్ళు తొలగింపబడిన తర్వాత రైతులకు తమ ధాన్యానికి సరియగు ధర లభించడంలేదని ఇప్పటి ధాన్యపుధరలు గూడా వారిశ్రమకు తగినట్టుగా లేవన్నారు. మిల్లర్లు ధాన్యంధాచేవారుకారనీ, కొందరు సభ్యులు ఊహిస్తున్నటుల వారుఅధిక లాభాల ఆర్జించడంలేదని వివరించారు నేటి ప్రధానసమస్య ఉత్పత్తిని పెంచడమై ఉన్నదనీ, ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తిని హెచ్చించుటకు రైతులకు తగు పోత్సాహాల నమకూరుస్తున్నదని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు యితర వినిమయ సరుకుల ధరల మధ్య గల వ్యత్యాసం నిర్మూలింపబడాలని కోరారు.

ఆహారసమస్య ధరల పెరుగుదల దృష్టితో కాకఉత్పత్తి హెచ్చింపుదృష్ట్యా ఆలోచించాలని ఆహార మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

బియ్యం సేకరణ

కొత్తఢిల్లీ, డిసెం 12

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించే స్కీముక్రింద వచ్చే ఏడు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 15 నుండి 20 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించగలవు.

రాజ్యసభలో ఆహార ఉపమంత్రి ఎ. ఎమ్. థామస్ ఈబియాన్ని వెల్లడిచేశాడు. అవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరోధించడానికి వినిమయ సరుకుల డిపోలను ప్రభుత్వం తెరవాలని ఒకసభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ థామస్ ఈ మాత్రం ధాన్యాన్ని సేకరించగలిగిన మార్కెట్‌లో అవసరవస్తువులగుతిండిగింజల ధరలనుఅదుపులో పెట్టవచ్చునని అభిప్రాయ పడినారు. ప్రభుత్వపు ఆహార ధాన్యాల టోకువ్యాపారపు నిర్ణయాన్ని అమలు జరుపుటకు వివరాలు రూపొందింపబడుచున్నవని కూడా తెలిపారు వీరు

డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా

హైదరాబాద్, డిసెం 12

మధ్య ప్రదేశ్‌లోని చందూలాయ్ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు జరుగనున్న ఉపఎన్నికలో డాక్టరు రామ్‌మనోహర్ లోహియా పోటీ చేయగలరని సోషలిస్టుపార్టీ కేంద్రకార్యాలయం ప్రకటించినది. లోహియా ఈనెల 16న నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేయగలరు.

విద్యుత్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు శ్రీ కె వి నర్సింగరావు గారు డిసెంబరు 20 వ తేదీ మ॥ 2-30 గంటలకు విమానంలో న్యూఢిల్లీ వెళ్తారు. కేంద్ర వర్ధనివారణ సంఘ సమావేశానికి హాజరై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి తిరిగి వారు 24 వ తేదీ మ॥ 2-5 గం. లకు హైదరాబాదు వస్తారు.

భూములులేని బీదలకు ప్రభుత్వ భూములు

ప్రభుత్వపు కొత్తనిబంధలపై శాసనసభలో చర్చ

హైదరాబాదు, డిసెం 11

భూములులేని బీదవారికి ఇచ్చుటకు ఆంధ్ర ప్రాంతములో 7 లక్షల ఎకరాలు, తెలంగాణాలో 15 లక్షల ఎకరాలు ప్రభుత్వ భూములు లభ్యంకాగలవని రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకట్రావు గారు నేడు శాసనసభలో వెల్లడిచేశారు.

1959 వ సంవత్సరం అంతమయ్యేలోగా ఈ భూముల పంపకాన్ని ప్రభుత్వము పూర్తిచేయదలుస్తున్నదని వీరు తెలిపారు.

ఈరెండు ప్రాంతాలందు భూముల అలాట్ మెంటుకుగాను ఏకీకృతంచేయబడిన నిబంధనలను నేడు సభ చర్చించింది సభకుకూతననిబంధనలను ప్రతిపాదిస్తూ రెవిన్యూమంత్రి వీనిని అనుసరించి భూములులేని బీదలకు గరిష్ఠ పరిమాణంగా 1 ఎకరం తరి లేక ఐదు ఎకరాలు ఖుష్కి [వారికి ఏమయినా భూమి ఉన్నచో దానిని కలుపుకొని] ఇవ్వబడగలదనీ భూముల అలాట్ మెంటులో పశువుల మేత భూములు గ్రామాలలో గృహనిర్మాణానికి పనికి వచ్చే స్థలాలూ, ప్రజల సామూహిక ప్రయోజనాలకు ఉపయోగించే ప్రదేశాలూ చేర్చబడవనీ తెలిపారు.

ఇంకా ప్రభుత్వం ప్రజావసరాలకై రిజర్వుగా ఉంచబడిన భూములు లేక రిజర్వుగాఉంచవలసిన భూములసమగ్రలిస్టును తయారు చేయగలదు. అప్పటి వరకు నిషిద్ధంకాని భూములు మాత్రమే బీదవారికి ఇవ్వబడగలవు

ప్రభుత్వం యీ నూతన నిబంధననుసరించి అర్హులయిన బీద వారికి ఉచితంగానే భూములు ఇస్తున్నది. ప్రభుత్వం యిచ్చే భూములను అనువంశికంగా అనుభవింపవచ్చును. యితరులకు మార్చరాదు. భూములయిచ్చిన మూడు సంవత్సరముల లోగా వానిని సేద్యంలోనికి తేవాలి ఈభూములపై తొలి మూడు సంవత్సరాలు శిస్తువేయబడదు. అందు ఏభాగమైనా పూర్వం నుండే సేద్యం చేయబడుచు దానిపై స్తుతున్నఎడల ఆ మేరకు మాత్రమే. శిస్తుమినహాయించబడుతుంది. ప్రభుత్వపు సీరుతో భూమి సేద్యం చేయబడే యెడల నీటితీరువా వేయబడగలదు

ఈ నిబంధనల అనుసరించి గిరిజనులకై రిజర్వు చేయబడిన భూములు అదేవిధంగా వారి ఉపయోగానికే ఉంచబడుతవి. గిరిజనులకే అలాట్ చేయబడుతవి. భూములు లేని వారు సహకార సంఘంగా ఏర్పడి సహకార వ్యవసాయాన్ని నిర్వహించదలచినచో వారికి ప్రభుత్వ భూములు కేటాయింపబడుతవి, ప్రభుత్వభూమిని ఆక్రమించుకొని ఉన్నవారు భూములులేని బీదవారు కానిచో వారు ఆ భూముల నుండి తొలగించబడుతారు. ఇప్పుడు ప్రభుత్వ భూములగూర్చి పెండింగ్‌లో ఉన్న కేసులు లేక క్రొత్తగా ఉత్పన్నమయ్యేవి ఈ నిబంధనల అనుసరించి పరిష్కరింపబడుతవి.

గ్రామంలోగల సేద్యయోగ్యమైన భూమిలో పదిశాతం పశువుల మేతకై పచ్చికబయలుగా ఉంచబడగలదు.

వీనిపైజరిగిన చర్చలో పి. నరసింగరావు [సోష] తదితరసిల్లాలర్లు డిప్యూటీకలక్టర్లకు ఈభూముల పంప: పుఅధికారాన్ని ఇచ్చేబదులు ప్రభుత్వం అనధికార కమిటీల ఏర్పాటు చేయాలని పశువుల మేతకై భూముల రిజర్వేషన్ అనడం వల్ల చిక్కులు ఏర్పడి ప్రభుత్వభూములు ఆక్రమించుకొన్న బీదవారు తొలగించబడే అవకాశం ఉంటుందని అన్నారు.

వి. కూర్మయ్య (కాం) ప్రభుత్వం ఉద్దేశించిన రీతిగా ఈ కార్యక్రమం 1959 అంతానికి పూర్తి కాబోదని అన్నారు.

మహేంద్రనాథ్ [కాం] ఈ నిబంధనల ననుసరించి పశువుల భూముల రిజర్వు చేయడానికని బీద ప్రజలు ప్రభుత్వభూములనుండి తొలగింపబడే అవకాశం ఉన్నదని ఇప్పటి వరకు జరిగిన ఆక్రమణల ప్రభుత్వం మన్నించాలని సూచించారు. శ్రీమతి కనకరత్నమ్మ [కాం] ఇదే అభిప్రాయాన్ని వెల్లడించినది.

వి. నరసింహారెడ్డి [స్వ] ప్రభుత్వ భూముల ప్రస్తుతం ఆక్రమించుకొన్న వారిని తొలగించిన వారికి పట్టాహక్కులఇవ్వాలి. కె. ఎల్. నరసింహారావు [కమ్యూ] పంపకానికి నిషిద్ధములయిన భూముల పట్టికను సవరించాలి. పడావాలోగల చెర్వులు కుంటల లోతట్టు భూమిని సేద్యానికి అలాట్ చేయాలి.

ఇంకా చర్చలో అంతయ్య (ఎస్. పి. ఎఫ్)ఎస్.వి.కె. ప్రసాద్ (కమ్యూ) కె. పున్నయ్య [కాం] వి- కేశవరెడ్డి (కాం) పి-వి- రాజేశ్వరరావు[కాం] మాధవరావు దేశ్‌ముఖ్ (స్వ) వావిలాల గోపాలకృష్ణయ్య [స్వ] ఇ. బాసప్ప [కాం] చర్చలో పాల్గొన్నారు.

చేతి పరిశ్రమల ఉత్పత్తులు

త్వరలో రెండు విక్రయ శాలల ఏర్పాటు

హైదరాబాద్, డిసెం 12

చేతివృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రోత్సాహాన్నిస్తున్నది. చేతి పరిశ్రమల ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో గూడా ప్రభుత్వం తగు శ్రద్ధాసక్తుల తీసుకొంటున్నది. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడు విక్రయశాలలు కాక త్వరలో విశాఖపట్టణం వరంగల్ లందు విక్రయశాలలు ఏర్పరచ బడుచున్నవి.

పులిని చంపితే బహుమతి

హైదరాబాదు, డిసెం 12

మహబూబ్‌నగర్ జిల్లాఅచ్చంపేట తాలూకాలోని కొత్తపల్లి, తెలుగుపల్లి, పరిసర ప్రాంతాలలో ఒక పులి మనుష్యులను చంపుతున్నది. అప్పుడే యిద్దరు వ్యక్తులు పులివాత బడ్డారు. యీ పులిని చంపిన వారికి 25 రూ.లు బహుమతి యివ్వబడగలదని అటవీ శాఖ ఫీల్డ్ కన్సర్వేటర్ ప్రకటించారు. చంపిన తేదీలగాయితు 8 నెలలలోగా ఆ ప్రాంతంలో తిరిగి పులి వలన మరణాలు సంభవించరాదు. పులిని చంపినందుకు ఋజువుగా, దాని చర్మంతెచ్చి చూపవలెను.

నేపాల్‌కు రష్యా సహాయం

ఖట్మండు, డిసెం 12

నేపాల్‌కు రష్యా ఇవ్వదలచే ఆర్థిక సహాయ కార్యక్రమానికి తుదిరూపు ఇవ్వడానికి ఒక రష్యన్ ప్రతినిధివర్గం త్వరలో నేపాల్‌కు రానున్నది. రష్యా ఫ్యాక్టరీయంత్రాలు విమానాల విడిభాగాలు ఇతర యంత్రసామగ్రిరూపములో 40 మిలియన్ రూబుల్స్‌వరకు సహాయాన్ని ఇవ్వనున్నది. నేపాల్‌కు ప్రజాచైనా, ఇండియా, యునైటెడ్ స్టేట్సులుగూడా ఆర్థికంగా సహాయపడుచున్నాయి.

సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం

నగర మున్సిపల్ పరిధిలో

హైదరాబాద్, డిసెం 12

హైదరాబాదునగరం శివారులోగల పారిశ్రామిక ప్రాంతం సనత్‌నగర్‌ను మున్సిపల్ అధికార పరిధిలోనికి చేర్చ నేడు కార్పొరేషన్ నిర్ణయించినది. సనత్‌నగర్ వైశాల్యం ఒక చదరపు మైలు ఇక్కడ తొమ్మిది ఫ్యాక్టరీలు 1220 నివాసగృహాలు ఉన్నాయి.

సఫాయివారికి పూర్తికాల ఉద్యోగం

హైదరాబాద్, డిసెం 12

సఫాయి పనివారిని పూర్తికాలపు ఉద్యోగులుగా పరిగణింప హైదరాబాద్ మున్సిపాలిటీ నిర్ణయించినది. ఇందువల్ల ఇతర మున్సిపల్ ఉద్యోగులకువలెనే వీరికి వేతనంలో రు. 6 హెచ్చింపు లభిస్తుంది. ఇందువల్ల మొత్తం 322 మంది సఫాయి పనివారలు లాభపడగలరు.

తెనాలి యీనురేంజి కేంద్రోపాధ్యాయ సంఘం

తెనాలి, డిసెం 12

తెనాలి యీస్టురేంజి కేంద్రోపాధ్యాయసంఘ ప్రథమ వార్షికోత్సవం యీ నెల మొదటి వారాంతమున జరిగినది. సభకు శ్రీ టి. కృష్ణమూర్తి (రిటైర్డు పిన్సిపాలు) అధ్యక్షత వహించారు. తెనాలి స్పెషలాఫీసరు శ్రీ పి. నాగభూషణం నాయుడు ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన వస్తు ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం చేశారు. వస్తు ప్రదర్శనకు వివిధ పాఠశాలలలో తయారుచేసిన మట్టి బొమ్మలు, చేతి పనులు, కుట్టుపనులు, మొదలైన వస్తువులు బాల సాహిత్య గ్రంథాలు ప్రదర్శించబడినవి. కార్యదర్శి శ్రీ డి. రామారావు నివేదిక చదివారు తరువాత శ్రీమతి ఏంజలా సాల్మన్ రాజు (వి.ఎస్.ఆర్. కాలేజి ఆంధ్రోపన్యాసకురాలు) క్రమశిక్షణ- ఉపాధ్యాయులు అను విషయంపై ఉపన్యసించారు. శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ (సోషల్ వెల్‌ఫేర్ ఎడ్వైజరీ బోర్డు సభ్యురాలు) ఆంధ్రభాషాపితామహుని గూర్చి తెలియజేశారు- శ్రీ ఆర్. రామిరెడ్డి రెడ్‌క్రాస్ [బ్రాంచి కార్యదర్శి) జూనియర్ రెడ్‌క్రాస్, పాఠశాలలు అను విషయమును దాని కార్యక్రమమును గూర్చి ముచ్చటించారు. శ్రీ వై. నాగేశ్వరశర్మ బాలభట ఉద్యమమును గూర్చి మాట్లాడారు. రాత్రికి నృత్యములు, యోగాసనములు, పాటకచ్చేరి, కోలాటము రామాచారు నాటకము మొదలగు వైజ్ఞానిక కార్యక్రమములందు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నార

పారిభాషిక పదకోశ సమితిపునర్నిర్మాణం

14 మంది సభ్యులతో ఏర్పాటు

హైద్రాబాద్, డిసెంబర్ 12

తెలుగుపారిభాషికపదకోశసమితిని పునర్నిర్మిస్తూ యీవేళ రాష్ట్రశాసనసభలో స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రకటించారు.

అపలిసమితిలో 30 మంది సభ్యులు ఉండేవారు, ఆ సభ్యత్వం యిప్పుడు 14 కు తగ్గించబడింది.

ఈపారిభాషిక పదకోశసమితివారు ఇంగ్లీషునుండి తర్జుమా చేయబడిన 21 వేల హిందీ పదాలను పరిశీలించారనీ ఎ నుండి డి వరకూ 7 వేల పదాలు స్థిరపరుప బడ్డాయనీ ఇ నుండి ఎడ్ వరకు తడువాత తేల్చబడుతాయనీ స్పీకర్ అన్నారు-

పునర్నిర్మింపబడిన పారిభాషిక పదకోశ సమితిలో యీ దిగువవారు వున్నారు:

స్పీకర్ [అధ్యక్షుడు], దిగవల్లి వెంకటశివరావు, గరికపాటి కృష్ణమూర్తి, కంఠంపాటి సత్యనారాయణ పెద్ది రామస్వామి నాయుడు, బోయి భీమన్న, ఆర్. వి. రామకృష్ణ రాజు, రావి నారాయణరెడ్డి, కురుగంటి సీతారామయ్య, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, దేవులపల్లి రామానుజరావు, నవాబ్ మన్సబ్ జంగ్, ఖండవల్లి లక్ష్మీ రంజనం, కాళోజీ నారాయణరావు, వి. వి. నరసింహారావు,

శ్రీ జి. వి. చౌదరి యీ సమితి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

గ్రామరాజ్య సిద్ధాంత అంతస్సూత్రం

శ్రీ ప్రభాకరజీ వివరణ

హైద్రాబాద్, డిసెంబరు 12

"గ్రామరాజ్యమంటే ఏమి? గ్రామరాజ్యమెందుకు? అనితెలుసుకొనుటకు ముందు సామ్యవాదముగూర్చి తెలుసుకోవాలి. మన పరిపాలనా వ్యవస్థ కేంద్రీకృతమైనది. హిట్లర్ వ్యక్తి నియంతృత్వానికి, నేటి కేంద్రీకృత వ్యవస్థలోని 'మెజారిటి' నియంతృత్వానికి పోలికఉంది. ఇన్ని భేదాలకు కారణం వ్యక్తిగతఆస్థి. వ్యక్తిగతఆస్థి ఉండడం వల్ల కలిగేనష్టాలను మార్క్సు 'క్యాపిటల్'లో వివరించాడు."గ్రామరాజ్యములో "వా" "వాది" అనేది ఉండదు. వ్యక్తిగత ఆస్థిని త్యాగము చేయించడమే గ్రామరాజ్యానికి వినోబాజీ సిద్ధాంతాలకు అంతస్సూత్రం. గ్రామ రాజ్యములో గ్రామములోని ఆస్థి, బాధ్యత గ్రామజనశక్తిపై ఉంటుంది. ప్రయివేటు యాజమాన్యము ఉండదు." అని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ కన్వీనర్ శ్రీ ప్రభాకర్ జీ సైదాబాద్ కళాశాల తెలుగు సారస్వత సమితి అధ్వర్యమున జరిగిన సభలో మాట్లాడుతూ వివరించారు. "మార్క్సునిజానికి మహర్షి.స్వయంగా పీడ స్థితిలోని కష్టనష్టాలను అనుభవించారు. వర్గద్వేషాన్ని కలిగించి సమవిభజనకు దారితీయడములపై సిద్ధాంతాలు వ్రాశాడు. కాని "హింసకన్న సహింస ఉత్తమోత్తమము పిరికితనము స్నా హింసగొప్పది." గ్రామ రాజ్య ఆశయానికి అదే మార్గం. త్యాగము చేయడము నేర్చుకొనడమే, వ్యక్తిగత ఆస్థిని విసర్జించడమే." అని ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ జి శ్రీనివాసరెడ్డి స్వాగతవచనాలు పలికారు. కార్యదర్శి శ్రీ యస్. రఘురామారావు వందన సమర్పణ గావించారు.

(ఒ-వి)

అఖిలభారత ఆయుర్వేద కాంగ్రెస్ మహా సమ్మేళనము

విజయవాడ, డిసెంబర్ 12

48 వ అఖిలభారత ఆయుర్వేద కాంగ్రెస్ మహా సమ్మేళనము జనవరి 6, 7, 8 తేదీలలో ఢిల్లీలో జరుగును. సభ్యత్వరుసుము రు. 5 లు, ఆహ్వాన సంఘ సభ్యత్వ కనీసరుసుము రు. 5లు పంపి, రైల్వే కన్సెషన్ కోరవలెనని ఆంధ్రప్రదేశ ఆయుర్వేదమహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ప్రకటించుచున్నారు.

డిసెంబరు 20 నుండి మరో మూడు కాలేజీలు ప్రారంభం

వారణాసి, డిసెంబర్ 12

డిసెంబరు 20 నుండి మరోమూడు కాశీ హిందూ విశ్వవిద్యాలయానుబంధ కళాశాలలు తెరువబడుతాయి. అవి: సైన్స్‌కాలేజి, లెజిస్లేజీకాలేజీ, సెంట్రల్ హిందూ కాలేజి.

---

17 వ సంయుక్త వారము

ఆర్ ఆర్. పిక్చర్సువారి

కార్తవరాయనికథ

త్రైక్షణ...రామన్న

సెలక్టు

బొల్లారం

[కళ్ళాటకఫిల్మ్సు విడుదల]

(Trupix)

విళంబి సం॥ మార్గ॥ శు॥ తదియ
వ 8-44 ఉమా రా 2-54
వ 11-7 మొ; 1-0 వరకు
(శాలివాహన శకము: 22-9-1880)
1958 డిసెంబర్ 13 శనివారము.

శాంతి సుఖాలు

"నేటి ప్రపంచంలో నలువైపులా దుఃఖమే గోచరిస్తోంది. మనలో మనకు ఏమాత్రం గూడా లక్ష్యం లేదు ఒకరి నొకరు లక్ష్యపెట్టినప్పుడే ప్రపంచంలో శాంతి సుఖాలు నిర్మాణం కాగలవు. దీనితో పాటే దైవవర ప్రసాదితమైన సమస్త వస్తుజాలం మానవులందరిదనీ గుర్తించాలి."

- - వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 13

శనివారము

రాష్ట్రపతి పర్యటన

రాష్ట్రపతి రాజేంద్రబాబు ప్రస్తుతము ఇండొనీషియాలో పర్యటన గావించుచున్నారు.మలయా దేశములో కొన్నిరోజులు గడపి, వారు ప్రస్తుతము ఇండొనీషియాలో నున్నారు. కొన్ని నెలల క్రింద రాష్ట్రపతి జపాన్‌కుకూడా వెళ్లివచ్చియున్నారు. ఈవిధమైన పర్యటనల వలనపొరుగుదేశాలతో భారత దేశానికి స్నేహ సంబంధాలు పెంపొందించుటకు మంచి అవకాశము లభించుచున్నది. ఈ మధ్య భారతప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ యీ పర్యటనను గూర్చి ప్రస్తావించి, ఇందువలన మంచి ఉపయోగము కలిగినదని వెల్లడి చేసియున్నారు.

భారతదేశ చరిత్రలోని పుటలవైపు మన దృష్టిని ఒకసారి ప్రసరించినచో ఈ పొరుగు దేశాలతో మనకు స్నేహ సంబంధాలు అతి పురాతనమైనవని స్పష్టము కాగలదు. భారతదేశ చరిత్రలో సామ్రాజ్య కాంక్ష గోచరించదు. ఇందుకు విరుద్ధముగా ఇరుగు పొరుగు దేశాలతో స్నేహసంబంధాలే అడుగడుగున కనుపించుచున్నవి. మలయాఇండొనీషియా మొదలైన దేశాలలో భారతీయ శిల్పము, భారతీయ సంస్కృతి యొక్క ప్రభావము కనుపించుచున్నది. మన ప్రభావము ఇతర దేశాలమీద గోచరించినప్పుడు ఆ దేశాల ప్రభావము మనమీద గూడ కొంత పడియుండవచ్చును. ఈవిధముగా సాంస్కృతిక రంగమున ఇచ్చిపుచ్చుకొను వ్యవహారము భారతదేశ సంస్కృతి యొక్క ప్రత్యేకత. ఈ ప్రత్యేకత యీనాటికిని ప్రస్ఫుటముగా కనుపించుచున్నది

భారతప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ ప్రపంచములో నుస్థిరశాంతి నెలకొల్పుట కొరకు సిద్ధము చేసిన పంచశీల ప్రణాళిక మొట్టమొదటి సారి ఇండొనీషియాలో ప్రతిపాదించబడి, అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలచేత అంగీకరింపబడినది. ఇండొనీషియా స్వాతంత్ర్య సాధనకు భారతదేశం చేసిన కృషి జగత్ప్రసిద్ధమైనది. ఇండొనీషియాలో కొన్ని సంవత్సరాలక్రింద అంగీకరించబడిన పంచశీల క్రమక్రమముగా ప్రపంచములోని వివిధ రాజ్యాలచేత అంగీకరింపబడి, యీనాడు మానవకోటిలోని అత్యధిక భాగముయొక్క ఆమోదముద్రపొందినది.ఇండొనీషియాప్రధానమంత్రిమనరాష్ట్రపతికిస్వాగతమిచ్చినసందర్భమున యీసత్యమును జ్ఞప్తికిచేసిభారత రాష్ట్రపతిగానే కాక తమ సోదరునివలెరాజేంద్రబాబును ఆహ్వానించుచున్నామని తెలిపియున్నారు.

ఇండొనీషియాలో వలె మలయాలో గూడ రాష్ట్రపతివట్లను భారత దేశము పట్లను సర్వత్రా సుహృద్భావము గోచరించినది. మలయా జనాభాలోని ఆరవ భాగము భారతీయులై యున్నారు. వీరందరు తమను మలయా పౌరులుగా భావించుకొనుచున్నారు. మలయా ప్రభుత్వము గూడ వీరికి న్యాయమైన పౌరస్వత్వపు హక్కులను ప్రసాదించి వీరిని తనలో లీనము గావించుకొనినది

ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలు గడచిన సంవత్సరాలలో పరదేశ పరిపాలననుండి విముక్తిపొంది, ప్రజాస్వామ్యప్రభుత్వాలను స్థాపించుకొని నిర్వహించుకొనుచున్నవి. ఈదేశాలలో ఒక నూతన చైతన్యముతో కూడిన జాతీయత గోచరించుచున్నది. ఈ జాతీయతతో పాటు ప్రపంచ శాంతియను ఆశయము ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజల పరమ లక్ష్యమై యున్నది. రాష్ట్రపతి రాజేంద్రబాబు తమ ప్రసంగాలలో యీ చైతన్యమునుగూర్చి, యీ జాతీయతను గూర్చి, యీ విశ్వశాంతి సాధనకృషిని గూర్చి ఉద్ఘాటించియున్నారు. పరస్పర సహకారముతో స్వదేశ అభ్యుదయమును, జగత్కల్యాణమును సాధించు మహాకృషిలో యీ దేశాలన్నియును సమాన భాగస్వాములుగా పురోగమించవలసి యున్నది.

గాడిదపై ఎక్కించి హరిజన స్త్రీ ఊరేగింపు?

రాజాపురం గ్రామ పంచాయతి బోర్డుపని

షాద్‌నగర్, డిసెం 12

రాజాపురం (శాలూకా మహబూబునగరం) నివాసిని భీమమ్మ అను హరిజన మహిళను అక్టోబరు 25వ తేదీన గ్రామ పంచాయతీ బోర్డు కార్యకర్తలంతాకలిసి అక్రమంగానేరములుమోపి గాడిదపై నెక్కించి డప్పులతోసహా లాఠీలు తీసుకుప్రక్కల నడిచి ఊరేగింపుచేసి గ్రామంనుంచి వెడలకొట్టివారని తెలుస్తున్నది. జడచర్ల ముంతజంసాబుకు యీ అక్రమాన్ని గురించి తాను వివరంగా చెప్పి ఉన్నప్పటికీ యింతవరకూచర్యలుతీసుకోబడలేదని ఆమె ఒక లేఖలో మాకు వ్రాస్తున్నది.

కంటోన్మెంటు టీచర్ల జీతాలు

ముఖ్యమంత్రి హామీ

హైద్రాబాద్, డిసెం 12

కంటోన్మెంటు ఉపాధ్యాయులకు ఆరు రూపాయల జీతం హెచ్చింపు మంజూరు చేయడాన్ని గురించి శాసనమండలి సభ్యుడు శ్రీ కె. మనోహరరావు 9వ తేదీన ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డిని కలిసి చర్చలు జరిపారు. కంటోన్మెంటు ప్రాంతంకూడా సికింద్రాబాద్‌లోనిదే కాబట్టి టీచర్ల జీతాలపట్ల పేర్వేరు పద్ధతులుండరాదన్న విషయాన్ని ముఖ్యమంత్రి ఆమోదించారనీ ఆర్థిక మంత్రితో తానీ విషయం తప్పక చర్చించి పరిష్కారం చేకుకుతానని ఆయన హామీ ఇచ్చారనీ తెలుస్తున్నది.

కలిసిన ప్రతివారికీ చెబుతున్నాను

పాకిస్తానుకు అమెరికా సైనిక సాయం వల్ల ఇండియా ఆందోళనను గురించి శ్రీ చాగ్లా వివరణ

న్యూయార్క్, డిసెంబర్ 12

పాకిస్తాన్ సైనికస్థితిమతపై భారత దేశానికి గల ఆందోళనను గురించి తాను కలిసిన ప్రతి బాధ్యతాయుత అమెరికా పౌరునికీ స్పష్టంగా చెబుతున్నానని అమెరికాలోని భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. ఉభయదేశాల స్నేహ బంధాలకు అడ్డం తగులుతున్నది పాకిస్తానే అనికూడా ఆయన అన్నారు.

నిన్న ఇండియా లీగ్ ఆఫ్ అమెరికా వారు శ్రీ చాగ్లా గౌరవార్థం జరిపిన విందు సందర్భంగా విలేఖరులు ఆయన వద్ద చేరి అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూఆయన పైవిధంగా అన్నారు.

అయితే మీరు వెల్లడించిన ఆందోళనను గూర్చి ఐసెన్‌హోవర్, డల్లెస్‌లు ఏమన్నారని ప్రశ్నింపగా శ్రీ చాగ్లా తానెప్పుడు స్టేట్ శాఖకు వెళ్ళినా సమాలోచనలన్నీ చాలరహస్యంగా ఉంటాయన్నారు.

ఈ విందు సందర్భంగా శ్రీ చాగ్లా తయారు చేసిన ఒక ప్రసంగం చదువుతూ అందులో ఇండియాకు విరోధముగా ఉన్న దేశాలతో అమెరికా సైనిక సంధులు కుదుర్చుకుంటున్నదని ప్రస్తావించినమీదట విలేఖరులు ఆదేశాలేవని ప్రశ్నించారు. అప్పుడు చాగ్లా తాము పాకిస్తాన్‌ను మనస్సులో ఉంచుకొని ఆమాట అన్నానని ప్రస్తుతపాక్ సైనిక నియంత అయూబ్ ఖాన్ ఎన్నో అభ్యంతరకర ప్రకటనలు చేయడమే కాక యుద్ధపు బెదిరింపులు కూడా కావించాడనీ చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా కావిస్తున్న సైనిక సహాయంవల్ల ఇండియా తన రక్షణకోసం ఇనుమిక్కిలి వ్యయము చేయాల్సి వస్తున్నదని శ్రీ చాగ్లా పేర్కొనగా ఎంత మొత్తం వ్యయము చేస్తున్నారో చెప్పగలరా అని ఒక విలేఖరి అడిగాడు.

ప్రస్తుత భారత బడ్జెటులో 40 శాతం రక్షణవ్యయానికై కేటాయించబడిందనీ అయితే ఇందులో కొంత శాతం అమెరికా పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేస్తున్నందున కేటాయించవలసివచ్చిందో చెప్పడానికి మా రక్షణ మంత్రి అంగీకరించరనీ శ్రీ చాగ్లా జవాబిచ్చారు.

రష్యాపై సమితి ఆంక్షలు విధించాలి

హంగెరీ ప్రతినిధివర్గాన్ని బహిష్కరించాలని క్యూబా ప్రతినిధి సూచన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 12

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాలను లక్ష్యపెట్టకుండా ప్రవర్తించినందుకు రష్యాపట్ల ఆంక్షలను విధించాలనీ హంగెరీ ప్రతినిధివర్గాన్ని బహిష్కరించాలనీ నిన్నక్యూబా ప్రతినిధి డా॥ ఇమిలో నూనెజ్ పోర్టాండో కోరాడు.

హంగెరీసమస్యపై సమితి సిఫార్సులను యీనాటికీ నిర్లక్ష్య పరుస్తున్న రష్యా హంగెరీల అధికారులను నిరసిస్తూ అమెరికా - బిటన్‌ల వాయకత్వాన 37 రాజ్యాలు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ పోర్టాండో పై విధంగా అన్నాడు.

హంగెరీ తీర్మానాల అమలునకు సంబంధించిన ప్రముఖ సంఘటనలపై సమితి సభ్యదేశాలకు నివేదించవలసిందిగానర్ వెస్లీమ్రసో(న్యూజీలాండ్)ను యీ తీర్మానం నియమిస్తున్నది.

హంగెరీ సమస్య అంతరంగిక వ్యవహారం కాబట్టి దాన్ని అజెండాలో చేర్చడంపట్లనే ఆక్షేపణను హంగెరీ ఉప విదేశాంగ మంత్రి డా॥ జాన్‌సోపీటర్ వెల్లడించాడు. మాజీ హంగెరీ ప్రధాని ఇమ్రీ నాగీ 1956 కన్న ముందుగానే చట్టబద్ధమైన వ్యవస్థను కూలద్రోయడానికి కుట్రలుపన్నాడని ఆతడారోపించాడు

రష్యా ఉప విదేశాంగ మంత్రి లెవేరియన్ జోరిన్ మాట్లాడుతూ శీతలయుద్ధప్రచారానికి కాకపోతే సమితిలో హంగెరీ సమస్యను ప్రతిపాదించాల్సిన అవసరం లేదన్నాడు హంగెరీ అమెరికాకు గాని మరో దేశానికి గాని కాలనీగా ఉండజాలదని ఆతడు ప్రకటించాడు.

శ్రీ కాళిదాస కళానిలయం వారు యీనెల 14వ తేదీ ఆదివారం రాత్రి 7 గంటలకు ఆంధ్ర యువతీమండలి హాలులో శ్రీప్రభ్య శ్రీరామ్మూర్తి రచించిన "ఫణి" నాటకాన్ని ప్రదర్శిస్తారు. శ్రీ జాలూరి వీరేశలింగంగుప్త అధ్యక్షత వహిస్తారు.

తల్లి భార్య తనకేమౌతుంది?

నాటి యుగంలోకూడా

అసహజంకాని ఒకచిక్కు ప్రశ్న

అలహాబాద్, డిసెం 12

తన తల్లి, భార్యతో తన బంధుత్వమెట్టిది అనే ప్రశ్న నిన్న అలహాబాద్ విశ్వవిద్యాలయం న్యాయకళాశాల విద్యార్థులకు యు. పి. ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ వేశారు. ఇలాంటి విచిత్ర విషయాలు యీనాడు జరిగే అవకాశం ఉందంటూ ఆయన సాగరమథనకథను పేర్కొన్నారు.

సాగరాన్ని మథించినప్పుడు అమృతంతోపాటు హాలాహలం పుట్టింది. అప్పుడు విష్ణువు మోహినిగా మారి శంకరుని వివాహమాడాడు. వారికి శాస్త్రవుడనే కుమారుడు పుట్టాడు. అయితే యీ కుమారునికి విష్ణువు భార్య లక్ష్మి ఏమవుతుంది? విష్ణువే తనకు తల్లి కనుక విష్ణువుభార్య లక్ష్మి తల్లికి భార్య-ఈ బంధుత్వమేలాంటిది? అని సంపూర్ణానంద్ ప్రశ్నిస్తూ సెక్సు మార్పులు జరుగుతున్న యీ యుగములో యీ ప్రశ్నకు అసహజం కాదన్నారు.

ఆర్థిక, రాజకీయ సమస్యలపరిష్కారం

ఇండియా ప్రదర్శిస్తున్న ధైర్యానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రశంస

వాషింగ్‌టన్, డిసెం 12

స్వతంత్ర భారతదేశం తన ఆర్థిక, రాజకీయాభివృద్ధి సాధనలో ఎదుర్కొనవలసి వచ్చే సమస్యలను పరిష్కరించు కొనటంలో ప్రదర్శిస్తున్న ధైర్యగుణానికి అమెరికన్ ప్రజలు ప్రశంసిస్తున్నారని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నారు.

భారత కొత్త రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా యీవారంలో తన అధికార పత్రాలను సమర్పించిన సందర్భంలో ఆయనతో మాట్లాడుతూ ఐసెన్‌హోవర్ పైవిధంగా అన్నారు.

"సకల అమెరికా ప్రజానీకానికి గల ప్రగాఢ శాంతి వాంఛ"ను పునరుద్ఘాటించారు. "మీ దేశంవలె, తమ తమ సంపదలను అభివృద్ధి పరచుకొనటానికి కృతనిశ్చయంతో కృషిచేస్తున్న దేశాలకు సహాయపడటం" అమెరికా ప్రభుత్వ విధానము అని ఆయన అన్నారు.

భారతదేశం, ఆకలి, దారిద్ర్యం-ఆరోగ్యంవంటి అనర్థకాల నిర్మూలనకు తన జన, వస్తుసంపదలను వినియోగంలోకి తెచ్చుకోవటమనే బృహత్తర కృషిలో నిమగ్నమై ఉన్నదని రాయబారి చాగ్లా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్‌కు చెప్పారు.

ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ 'రాజనీతిజ్ఞత', "అమెరికన్ ప్రజల మానవీయానికి", ఈ దేశంలో భారతదేశానికిగల ఇతర మిత్రుల అసక్తి వల్లనూ భారతదేశం ఋణాలు, సాంకేతిక సహకారం, ఆహారధాన్యాల రూపంలో విలువైన సహాయం పొందగలిగింది." గత 10 సంవత్సరాలలోనూ మేము సాధించుకొన్న ఆర్థికాభివృద్ధికి ఇవి చాల గొప్ప దోహదం చేకూర్చినవి" అన్నారు.

స్వతంత్ర భారతదేశం 12 ఏళ్ళలోపు ప్రాయంలో ఉన్నదని పేర్కొంటూ శ్రీచాగ్లా తన దేశానికి స్వాతంత్ర్య సమరం రోజుల్లో "వాషింగ్‌టన్, జఫర్సన్, లింకన్ మహాశయులభావాలు, చర్యలు" ఎంతో ఉత్సాహం గొల్పినవన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో అమెరికన్ ప్రజల ప్రభుత్వపు సద్భావమూ, మద్దతులవల్ల భారతీయులకు ఎంతో ప్రోత్సాహం లభించింది అన్నారు.

శ్రీ చాగ్లా వైట్‌హౌస్ నుంచి వచ్చిన తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ ఐసెన్‌హోవర్‌తో తన సంభాషణ చాల ఆహ్లాదకరంగా ఉన్నదనీ ప్రెసిడెంటు "చాల ఉత్సాహంగా ఉన్నారు చాలబాగ కనపడుతున్నారు" అనీ అన్నారు.

భారత, అమెరికా సంబంధాల విషయంలో పెద్దసమస్య ఏది అని మీరు భావిస్తున్నారని అడగగా శ్రీ చాగ్లా "భారతదేశం తన ఆర్థిక సమస్యలను ప్రజాస్వామ్య పద్ధతిన పరిష్కరించుకొన ప్రయత్నిస్తున్నది. ఈప్రయోగం జయప్రదం కావటంపట్ల భారతదేశానికి ఎంతఆసక్తి ఉన్నదో అమెరికాకూ అంతటి ఆసక్తి ఉండాలి. ఇదే ప్రధాన విషయంగా నాకు కనుపిస్తున్నది." అని సమాధాన మిచ్చారు.

"ఆసియా సాహిత్య నిధేవం"

కొత్తగా ప్రచురించబడిన "ఆసియా సాహిత్య నిధేవం" [ట్రెజర్ ఆఫ్ ఏషియన్ లిటరేచర్]లో ప్రఖ్యాత భారత గ్రంథాలైన మహాభారతం, పంచతంత్రం, శాకుంతలం మొదలైన వాటిలోని కొన్ని భాగాలు చేర్చబడ్డాయి.

మొదట జాన్ డే కంపెనీవారు ప్రచురించిన ఖరీదైన పుస్తకాన్ని ఇప్పుడు తక్కువ ధర పుస్తకంగా ప్రచురించారు. ఆసియా మతాలు, సంస్కృతి గురించి న్యూ అమెరికన్ లైబ్రరీవారు మెంటార్ పుస్తకాలుగా అచ్చువేస్తున్న గ్రంథాలలో ఇదొకటి. దీనిలో చైనా, అరేబియా, ఇరాన్, జపాన్, ఇండియా దేశాలు ఉన్నాయి. దీనిలో భగవద్గీతలోని కొన్నిశ్లోకాలు కూడా ఉన్నాయి మెంటార్ పుస్తకాలుగా ప్రచురించబడిన వాటిలో సంపూర్ణ భగవద్గీత ఉన్నపత్తు లభ్యపరిచాలుకూడా ఉన్నాయి....

పార్లమెంటులోని పి. ఎస్. పి., ఎస్. పి. గ్రూపులు

భోపాల్, డిసెంబర్ 12

పార్లమెంటులోని ప్రజాసోషలిస్టు మరియు సోషలిస్టు గ్రూపులు ఉభయ సభలవర్తమాన సమావేశం ముగియకమునుపే ఒక పార్లమెంటరీ గ్రూపుగా రూపొందగలదని తెలుస్తున్నది. లోకసభలో ప్రజాసోషలిస్టులు 21 మందిసోషలిస్టులు 5మంది ఉన్నారు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రెండో ప్రణాళికలోనే పోచంపాడుప్రాజెక్టు ప్రథమదశనిర్మాణం

విజయవాడలో బస్సులు, లారీ ప్రమాదాలు

రెండేండ్లలో 19 మరణాలు

హైద్రాబాద్, డిసెం 12

1957 మరియు 1958 సంవత్సరాలలో విజయవాడలో బస్సు మరియు లారీ ప్రమాదాలందు 19 మంది తమ ప్రాణాల కోల్పోయారు. ఈ రెండు సంవత్సరాలలో జరిగిన బస్సులు మరియు లారీ ప్రమాదాలు 81. జి. రాజారావు (సోషలిస్టు)ప్రతిపాదించిన వాయిదా తీర్మాన సందర్భంలోహోంమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఈ సమాచారాన్ని ఇచ్చారు.

.....

బెర్లిన్‌ను గురించిన సమాలోచనలు

రష్యా ప్రకటన: అమెరికా అభిప్రాయం

మాస్కో, డిసెంబరు 12

జర్మన్ శాంతి సంధి సమాలోచనలకు రష్యా సంసిద్ధంగా ఉందనీ బెర్లిన్ సమస్యమూలంగా యుద్ధమేవస్తే ఉభయపక్షాలవారూఅణ్వస్త్రాలూ రాకెట్ అస్త్రాలూ ప్రయోగించే వరకూ రాగలరనీ గతరాత్రి మాస్కోనుండి ఒక ప్రకటన వెల్వడింది.

జర్మనీ పాల్గొనకుండా జరిగే సంప్రదింపులకు తానుఅంగీకరించననికూడా రష్యా స్పష్టం చేసింది.

ఈ ప్రకటనపై వాషింగ్‌టన్ వర్గాలవారు తాము బెదిరేది లేదనీ తమ బాధ్యతలనుండి వైదొలిగేది లేదనీ ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వం సాయశక్తులా కృషిచేస్తున్నదని ఇరిగేషన్ మంత్రి ప్రకటన

హైద్రాబాద్, డిసెం 12

పోచంపాడు ప్రాజెక్టు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వర్తమానార్థిక సంవత్సరాంతంలోగా కేంద్రానికి అందజేయ వచ్చునని నేడు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాలసమయంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటించారు. శ్రీ సుదర్శన్‌కు జవాబిస్తూ ఆయన 14 కోట్ల వ్యయం కాగల పోచంపాడు ప్రాజెక్టు ప్రథమదశ నిర్మాణాన్ని రెండో ప్రణాళికలోనే చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తున్నదన్నారు.

పోచంపాడు ప్రాజెక్టువల్ల కిన్నర లక్షల ఎకరాలు సాగులకి వస్తాయి. సర్వే అంతా పూర్తయింది. రెండు మూడు నెలల్లో నివేదికకూడా లభిస్తుంది. ప్రథమదశ నిర్మాణం మూడేళ్ళలో పూర్తి కాగలదు.

కడెం ప్రాజెక్టు మరమ్మతులు

శ్రీ వి. గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. కడెం ప్రాజెక్టును తిరిగి యథారీతి నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టిందనీ పనివచ్చే సీజన్ నుండి ప్రారంభించబడుతుందనీ పూర్తిగా మరమ్మతులు జరగాలంటే వచ్చే సంవత్సరం పూర్తి కావాలనీ చెప్పారు. అయితే యీలోగా సాగులకికి నీటి సప్లయి చేయడానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు జరుగుతువా యనీ 10 వేల నుండి 14 వేల ఎకరాల వరకు భూమి సాగుకై 150 నుండి 200 క్యుసెక్కుల నీరు ప్రవహించడానికి వీలైన పైపులను నదిలో ఏర్పాటు చేస్తున్నారనీ మంత్రి శ్రీ నరసింగరావు వివరించారు ఈ పంపులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికిగాను మంచిర్యాలనుండి కడెంకు తీగెలువేసి రామగుండమండి విద్యుచ్ఛక్తి తెప్పిస్తారని కూడా ఆయన అన్నారు.

కడెం ప్రాజెక్టు ఉత్తరాలువక్రించిన లక్ష ఎకరాలు సాగవుతుందనీ తిరుమలై అయ్యర్ నివేదికకోసం ప్రభుత్వం వేచిఉందనీ ఆ నివేదిక చేరగానే పని చేపట్టబడుతుందనీకూడా శ్రీ కె. వి. మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

బేగంపేట పబ్లిక్ స్కూలు

బేగంపేట పబ్లిక్ స్కూలు నిమిత్తం స్కాలర్ షిప్పుల సంఖ్య నిర్ణీతం కాలేదనీ ప్రస్తుతానికి 15 స్కాలర్ షిప్పులు ఇవ్వబడుతున్నాయనీ శ్రీమతి టి. లక్ష్మీశాంతమ్మ ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ ఎస్-బి-వి పట్టాభిరామారావు జవాబిచ్చారు.

1957–58లో స్కాలర్ షిప్పులకై రాష్ట్ర ప్రభుత్వం రు. 15906లు ఖర్చు చేసినట్లాయన వెల్లడించారు.

హరిజన నివేశన స్థలాలు

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి హోదాలో ఆయన శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు జవాబిస్తూ వెనుకబడిన తరగతులు హరిజనుల గృహనిర్మాణాలకై స్థలాలకోసం ప్రతి జిల్లాకు వేర్వేరు కేటాయింపులు జరిగాయనీ మామూలు బడ్జెట్‌నుండి అవసరాలు వెనుకటి ఖర్చుల దృష్ట్యా నిర్ణీత మొత్తాల్ని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు కేటాయిస్తారనీ ప్రణాళికల్లో లభించేగ్రాంటు మాత్రం అన్ని జిల్లాలకు సమానంగా పంచుతారనీ వివరించారు.

నెల్లూరుజిల్లా 12 శాలూకాల నుండి హరిజన నివేశన స్థలాలకై 1956-57లో 82 దరఖాస్తులు రాగా వాటిలో హద్దు మాత్రమే మంజూరైనట్లాయన తెలిపారు.

గోహత్యా నిరోధం-శ్రీ అయ్యదేవర వారి లేఖ

విజయవాడ, డిసెం 12

"ఆంధ్రశాసనసభఆంతాగోహత్యా నిషేధం విషయంలో సానుభూతితో ఉన్నదని విశ్వసిస్తున్నాను. సెలెక్టు కమిటీ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య గారికి దీనిని త్వరగా తేల్చవలసిందిగా గుర్తుచేశాను" అని ఆంధ్ర శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఆంధ్ర ప్రాంతగోహత్యా నిరోధ సమితి కార్యదర్శి శ్రీ తూములూరి లక్ష్మీనారాయణకు ఈ నెల 8 వ తేదీన వ్రాసిన ఒక లేఖలో తెలియజేశారన్నారు ఎవరూ ఈ విషయంలో ఆందోళన పడవలసిన అవసరంలేదనీ, బిల్లు సెలెక్టు కమిటీ ముందున్నదనీ తెలిగ్రామములను వరదలుగా కుప్పించినందువలన ప్రభుత్వంగాని, శాసనసభగాని తెరిచిపోయి లొంగబోదని లోగడ సభాపతివన్న వాక్యాలపై వాదాన్ని వ్యక్తంచేస్తూ శ్రీ లక్ష్మీనారాయణ లోగడ ఒకలేఖవ్రాసి ఉన్నారు.

హైవేస్ ఉద్యోగుల డిమాండు

లక్ష్మీదాస్ నిరశన దీక్ష

హైద్రాబాద్, డిసెం 12

హైవేస్ ఉద్యోగులకు వేతనములందు రు. 6 శాశ్వతాలకు హెచ్చింపును ప్రభుత్వం అమలుజరుపవందున ఈ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు వి. లక్ష్మీదాస్ నిరశనదీక్షను ప్రారంభించి వేటికి ఆరు రోజులయినది.

లక్ష్మీదాస్ రెండుమారులు పోలీసులచే అరెస్టు చేయబడి జైలులోపై విడుదల చేయబడినారు. సెక్రెటేరియట్‌కు సమీపంలోగల మహాపూరువాడివద్ద నిరశన దీక్షను పాగిస్తున్నారు. ఈ ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఈ నెల 14 న హైవేస్ ఉద్యోగుల ఆకాంక్షణ దినాన్ని జరుపవలసినదిగా కోరుచున్నది. ఈ శాఖ ఉద్యోగులు 24 డిసెంబర్ నుండి సమ్మెచేయుటకు కృత నిశ్చయులయి ఉన్నారు-

ముఖ్యమంత్రినంజీవరెడ్డిసెక్రటరీమొహి యొద్దీన్ కలసి హైవేస్ ఉద్యోగులకు వేతనములందు రు. 6 హెచ్చింపవలసినదిగాకోరినారు ముఖ్యమంత్రి ఈ అంశాన్ని రాష్

ప్రకటన నెం: 852.

దిగువచూపబడిన మిషనరీలను దిగువ కార్యాలయములో 2-1-59 తేదీ ఉ॥ 11-0 గం॥ కు బహిరంగవేలములో అమ్మబడునని ఇందుమూలమున అందరికి తెలియజేయనైనది. సంబంధించిన పాటదారులు పైన చూపిన తేదీ సమయమునకు కార్యాలయములో హాజరుకావలెను. ప్రతి పాటదారు ప్రతిమిషనరీకి రు. 50/— చెల్లించవలసియుండును. పూర్తిగా పాటపైకము చెల్లించినతరువాత ఎక్కువ పాటదారునికి మాత్రమే మిషనరీ ఇవ్వబడి అక్షను అంగీకరించబడును. ఎక్కువ పాటను అంగీకరించుట నిరాకరించుటకు దిగువవారు హక్కుకలిగియున్నారు. వేలంలో కొనదలచి నట్టి వారు సుందర్ ఘర్ పి. డబ్ల్యు డి. స్టోర్ గోడౌన్‌లో వుంచబడిన మిషనుల చూడవచ్చును.

వరుస సంఖ్య.	మిషనరీ పేరు.	మొత్తము విలువ.
1.	పేగ్‌సన్ మార్టోపంప్ & ఇంజను ఒకటి.	రు. 4,000/—
2.	సులేవన్ ఇంజన్— స్టీమ్ ఒకటి.	రు. 5,000/—

ఎ. బి. మహంతి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సుందర్ ఘర్ డివిజన్.

దివాన్ దేవిడిపద్ద వేలం అమ్మకము

1958 డిసెంబరు 14 వ తేది ఆదివారము
ఉదయం 10 గంటలకు.

రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, ఇనుప దూలములు, గర్డర్లు మరియు పడగొట్టబడిన దేవిడిలయొక్క కట్టడపు సామగ్రి, పెద్ద మొత్తంలోగల మోటారుభాగములు మరియు ఒక ఫోర్డు మోటారుకారు మోడల్ 1941 ది. మరియు గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లో కటింగుచేయబడి పనికివచ్చు తెల్లకాగితము మరియు ఫర్నిచర్, క్యాబరి, డ్యూరీలు, పైకిళ్ళు, ఉపయోగించబడినట్టి ఫర్నిచర్ మరియు గృహాలంకరణ వస్తువులు.

నేడే తనిఖీ.

జె. మూసా & సన్స్,
అక్షనీర్స్: ఫోన్: 5111.

6 వ అద్భుత సంయుక్త వారము.

దుర్గా ఫిలింస్ వారి

పతిభక్తి

[తెలుగు]

కా॥ సావిత్రి, శివాజీగణేశన్, జెమినీగణేశన్, తంగవేలు,

దీపక్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥ ఆటలు: 2-30, 6-15, 9-39 గం॥

మరియు

రాజరాజేశ్వరి - వరంగల్ - రమేష్ టాకీస్ - నిజామాబాద్.

నవయుగ విడుదల.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ ప్రొడక్షన్స్:

మంచి మనసుకు మంచి రోజులు

కా॥ ఎన్. టి. రామారావు, రేలంగి రమణమూర్తి,

కమల్ - హైదరాబాద్,

నేడు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-30 గంటలకు.

Trupix

4 వ సంయుక్త వారము

హోమి వాడియా వారి

* జంబో *

(హిందీలో పూర్తి పంచరంగుల చిత్రము)



కా॥ చిత్రా, ఆజాద్ (జంబో) కృష్ణకుమారి, అచలసహదేవ్, బి. యమ్. వ్యాస్, షేక్, పెడ్రో), (ది లెడ్ బొంబే).

ప్రభాత్ & అలంకార్

హైదరాబాద్. సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు: ప్రతిరోజు 2 ఆటలు:
3-15, 6-15, మరియు 9-30 గం॥ 6-15, 9-30 గం॥

కాంప్లిమెంటరీలు చెల్లవు

హైదరాబాద్ రాష్ట్రానికి హిందీ & తెలుగు చిత్రముల పూర్తి హక్కులు చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ వారిని;
(Cima) సికింద్రాబాద్, విజయవాడ.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, డిసెంబర్ 14

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె. వా, 7-15 జపీద్ లతీఫ్: నిహార్ రాగ్—లలిత్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ బి వలె 8-45 పిల్లలకుకొత్తపాటలు (ఉర్దూ) 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 హైదరాబాద్ బి వలె, 2-0 శాస్త్రీయ సంగీత్ 2-10ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె 3-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 'నగరవాణి' 7-00 తె. వా. 7-15 కన్నడమున కార్యక్రమము 7-30 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీనుండి రిలే 8-50 'రేడియో వార్తావాహిని' 9-00 హైదరాబాద్ బి వలె, 9-15 ఉ. వా 9-30 పటేల్ స్మారక ప్రసంగాలు 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ ఎ వలె 8-30 మంచాకిని సంస్కృత కార్యక్రమము సంస్కృత శిక్షా యాం సుభోమార్గః రచన: గుండేరావ్ హరారే స్వీయకవిత ఎస్. సూర్యనారాయణ శాస్త్రి 8-45 ప్రసారసమాప్తి. 9-0 టి. టి. సీత 9-30 ప్రసారసమాప్తి

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఆకాశవాణి వాద్య గోష్ఠి (మద్రాసునుండి రిలే) 1-30 ప్రాదేశిక్ సంగీత్ (ఎ. భ.) 1-50 తె వా. 2-00 బాలవినోదం 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము గిరిజన సంక్షేమం ఆరకు లోయనుండి ప్రత్యేకకార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము కొండజాతులు నివసించే ప్రాంతాల అభివృద్ధిపథకము 7-30 చిత్రసీమ [భ] 8-00 టి. టి. సీత శశివదన-చంద్రజ్యోతి (ఆది) ననుపాలింప-మోహన (ఆది) నాదుల పైబలికేరు-మధ్యమావతి (జంపె) 8-30 హైదరాబాద్ ఎ వలె 9-0 ఆం- వా 9-15 లలిత్ సంగీత్ [ఎ రి] 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

857.1 మీ (640 కిలోసై)

6-30 శుభోదయం నందనార్ నుండి పాటలు 6 35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తె-వా. 7-15 చావలి కృష్ణమూర్తి 7-45 సంగీత శిక్షణ (హైదరాబాద్‌నుండి రిలే, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 మంచాకిని సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఆకాశవాణి వాద్య గోష్ఠి (మద్రాసునుండి రిలే) 1-30 డి. వి. పలూస్‌కర్ [భ] 1-4 హిం-వా, 1-50 తె వా, 2-00 బాలవినోదం పిల్లల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 3-0 వి. రాజం అయ్యర్ (మద్రాస్‌నుండి రిలే) 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము గిరిజన సంక్షేమం 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 ఉభయ కుశలో పరిశోధల ఉత్తరాలకు జవాబులు 7-40 లలిత సంగీతం [ఎ రి] 8-00 చావలి కృష్ణమూర్తి సూర్యమూర్తే సారాష్ట్రం (ధ్రువం) దీక్షితర్ కలువై యున్నాడే- భైరవి (ఆది) 8-30 నేటి సమస్యలు 8-40 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి [రి] పరగుణపాలింప-కేదార గౌళ బ్రోచేవారెవరు-ఖమాస్ 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం [ఎ రి] 9-30 పటేల్ స్మారక ప్రసంగాలు 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

వేటగాండ్రికు ప్రోత్సాహం

హైదరాబాద్, డిసెంబరు 12

మనుషులను చంపితినే పులులను చంపినవారికి లోగడ రు. 25 లు పారితోషికంగా ఇచ్చి, పులి చర్మాన్ని ప్రభుత్వమే తీసుకుంటుండేది. ఇక ముందు ఇట్టి వేట నిపుణులను ప్రోత్సహించుటకై, చర్మాన్నికూడా వారికే ఇచ్చివేయ దలచెనని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈనెల [డిసెంబరు] 13 న హైదరాబాదులో నీగ్రో ఆధ్యాత్మిక కీర్తనలు పాటకచేరీలు జరుపనున్న అమెరికన్ గోల్డెన్ గేట్ క్వార్టెట్ (గాయక బృందము) పైన ఎడమనుంచి: ఆర్లాండస్ విల్సన్, (బాస్) జె. సి. గిన్యార్డు (బారిటోన్) కింద ఎడమ నుంచి క్లయిడ్ రైట్, (రెండవ టెనర్) క్లెయిడ్ రిడిక్ [మొదటి టెనర్].

నాగపూర్ కాంగ్రెసు మహాసభల కార్యక్రమం వివరాలు

హైదరాబాద్, డిసెం 12

దేశ భాషా భాగ్యోన్నతికి అత్యవసరమైనవ్యవసాయోత్పత్తులు, భూమి గరిష్ఠ పరిమితులను గురించి నిర్ణయాలుచేసి మూడో పంచవర్ష ప్రణాళికను దిగ్భ్రాంతంగా సిఫారసు చేయగల నాగపూర్ కాంగ్రెసు మహాసభలకు విస్తృత ప్రత్యేక ప్రాధాన్యంకలదని నేడొక పత్రికా ప్రకటనలో ఎ-పి-సి-సి అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెసు నిబంధనావళి ప్రకారం ప్రతి పి-సి-సి సభ్యుడు 15 రూపాయల భాగ్యకచందాచెల్లించాల్సిందిగా ఆయన కోరారు. ఇందులో 10 రూపాయలు ఎ-ఐ-సి-సి డెలిగేట్ రుసుముగా పంపబడుతుంది ఈ రుసుములు ఎట్టి బాకీలు లేకుండా హైదరాబాద్‌లోని పి-సి-సి కార్యాలయానికిగాని జనవరి 6 నుండి కాంగ్రెసు మహాసభల ప్రదేశంలో ఏర్పాటయ్యే పి-సి-సి శిబిర కార్యాలయానికిగాని చెల్లించాలని ఆయన వివరించారు.

ఇంతేకాక రు. 5 కట్టితే నివాస సౌకర్యాలు భోజనం ఒక్కంటికి రు 1 కట్టితే భోజన సౌకర్యాలు కల్పించడానికి నాగపూర్ కాంగ్రెసు మహాసభల ఆహ్వాన సంఘంవారు కృషి చేస్తున్నారు

బహిరంగ సమావేశానికి సాంస్కృతిక ప్రదర్శనాలకు డెలిగేట్లు వేరే టికెట్లు కొనవక్కరలేదు; కాని డెలిగేట్లు ఎ-ఐ-సి-సి సభలకు విషయ నిర్ణయ సభలకు మాత్రం టికెట్లు కొనాలి పి-సి సి-చే ఆమోదింపబడిన కార్యకర్తలను రు. 8 కట్టితే మహాసభలకు హాజరు కానిస్తారు. రు 5 కట్టితే కార్యకర్తలు ఎ-ఐ-సి సి సభలకు విషయ నిర్ణయ సభలకూ కూడా పోగలుగుతారు. డిసెంబరు 20 లోగా పి-సి-సి నుండి సమాచారంచేరితే 5 రూపాయలు కట్టగల కార్యకర్తలకు నాగపూర్‌లో నివాస సౌకర్యంకూడా ఏర్పాటవుతుంది.

64వ కాంగ్రెసుమహాసభల కార్యక్రమ వివరాలను నేడు శ్రీ పి.రంగారెడ్డి యిలా వెల్లడించారు:

జనవరి 6: ఉదయం 9 నుంచి 1 వరకూ తిరిగి 3 నుండి 6-30 వరకు వర్కింగ్ కమిటీ; జనవరి 7: ఉదయము 8 గంటలకు పతాకోత్సవం (ఆహ్వాన సంఘాధ్యక్షుడు సేవాదళ్ వలంటీర్లకు మాత్రమే), 8-30 నుండి 12-30 వరకు వర్కింగ్ కమిటీ; మధ్యాహ్నం 2-30 నుండి 8 వరకు ఎ-ఐ-సి-సి లాంఛనప్రాయ సమావేశం; జనవరి 8: ఉదయం 8 గంటలకు పతాకావిష్కరణం; 8-30నుండి 12-30 తిరిగి 3 నుండి 7-30 వరకు విషయనిర్ణయసభ; జనవరి 9: ఉదయం 8 30 నుండి 12-30 విషయ నిర్ణయసభ. సాయింత్రం 3 నుండి 7-30 వరకు బహిరంగసభ; జనవరి 10: ఉదయం 8-30 నుండి 12-30 వరకు విషయ నిర్ణయసభ, సాయింత్రం 3 నుండి 7 వరకు బహిరంగసభ; జనవరి 11: ఉదయం 9 నుండి 12 వరకు సాయింత్రం 3 నుండి 7 వరకు బహిరంగ సభ.

సైకిళ్ళపై శ్రీశైలయాత్ర

నాదర్‌గుల్, డిసెం 12

తూర్పు హైదరాబాద్‌కు చెందిన నాదర్‌గుల్ గ్రామస్థులు మొత్తం 19 మంది సైకిళ్లపై నాగార్జునసాగర్ చూచుకొనుచు శ్రీశైలయాత్రజరిపి మల్లికార్జునస్వామిని దర్శించి తిరిగి వచ్చారు.

సుదర్శనాధ్యాపకులు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, డిసెంబర్ 12

120 కేర్లు. వల్లా ఒక్కంటికి

పొడ్డు బియ్యం	52-0-0	53-0-0
నెంబర్లు కొ॥	53-8-0	54-0-0
సాంబర్లు కొ॥	65 8-0	68-0-0
హాకలు	32-0-0	42.0-0
సాంబార్లు ॥కొ	55-0-0	-0-0
వరంగల్ స్పా॥పా	65-8 0	73-0-0
శంబులు పెద్దవి	68-0-0	71-0-0
కాయలు చిన్నవి	65-0-0	67-0-0
మిరుములు	50 8.	51-8 0
[illegible]	60-0-0	63-0-0
తెల్లం	37-0-0	42.8-0
పెసర్లు కొ॥	60-0-0	66-0-0
తెల్లజొన్నలు	42.8-0	44-0-0
పచ్చజొన్నలు	35-0-0	36-0-0
మిరపకాయలు	105-0 0	210-0-0
పసుపు	56-0-0	60-0-0
వుల్లిగడ్డ కొ॥	11-28-0-0	
చింతపండు కొ॥	60-78-0-0	
తెల్లనువ్వులు	100-110-0-0	
పల్లీలు	40-48-0-0	
బోధన్ శక్కర (సం॥ 1 కి)	106-8-0	
పెద్దకందిపప్పు	95-100-0-0	
చిన్నకందిపప్పు	88-92-0-0	
పెసరపప్పు	74-0-0	
పెసరపప్పు	65-90-00-0	
మినుపపప్పు	7 -0-0	71-0-0
శనగపిండి	72-0-0	78-0-0
ఆముదాలు	60-0-0	60-8-0
ఇలాతికాయచిన్నది	50-55-8-0	
యిలాతికాయ చిన్నది	48-56-0-0	
యెర్రనువ్వులు	90-0-0	
యెర్ర బొబ్బర్లు	52-58-14-0	

12 కేర్ల మణుగు

అల్లం	8-12-0	4-4-0
యెల్లిగడ్డ	12-0-0	14-0-0
పట్టుమూలి	15-0-0	
ఆలుగడ్డలు	6-8	6-10-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

.....

సహకారమంత్రి 'నృత్యనికేతన్' సందర్శన

హైదరాబాద్, డిసెం 12

ఆంధ్రప్రదేశ్ సహకార శాఖా మాత్యులు మెహిదీ నవాజ్‌జంగ్ చిక్కడపల్లిలో శ్రీ నటరాజ రామకృష్ణ నిర్మిస్తున్న "నృత్య శిక్షణ కేంద్రం" భవనం "నృత్యనికేతన్"ను ఈ నెల 8వ తేదీన సందర్శించారు. నృత్యనికేతన్ కార్యదర్శి శ్రీ బి. కృష్ణరాజు మంత్రికి స్వాగతం చెప్పారు. భవన నిర్మాణానికి లక్ష రూపాయలు కాగలవనీ, ప్రస్తుతానికి 15 వేల రూపాయలు వెచ్చించడం అయిందనీ ఆ మొత్తాన్ని శ్రీ నటరాజ రామకృష్ణ పెట్టారని ఆయన అన్నారు. శ్రీరామకృష్ణ మరికొంత ధనము. దీ వెచ్చించడానికి సంసిద్ధతను తెలిపారు నిని "పబ్లిక్ సంస్థ"గా రూపొందించాలనితానభిప్రాయపడుతున్నట్టుకూడా యన అన్నారు.

మంత్రి మెహిదీ నవాజ్‌జంగ్ యీ కృషినిజూచి, అభినందనలు తెలిపారు.

.....

మైళ్ల ప్రయాణానంతరం నేటి ఉదయం 10 గంటలకు తిరిగి గ్రామము చేరు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4[illegible]

హైదరాబాదు, డిసెంబర్ 12

బంగారం	112-4-0
ఆభోక్ పీపులు	112-12-0
నవరసు	72-0-0
వెండి తు.100	192-0-0
చిల్లర తు 1కి	1-1[illegible]-0

తూర్పుజర్మనీని రక్షించి తీరుతాం

'దురాక్రమణ' జరిగేపక్షంలో రష్యా చర్యనుగురించి కృశ్చేవ్ స్పష్టీకరణ

మ్యూనిక్, డిసెం 12

ఒకవేళ దురాక్రమణ జరిగే పక్షంలో రష్యా తూర్పుజర్మనీ సరిహద్దుల్ని రక్షించగలదని ఒక ఇంటర్వ్యూలో రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ స్పష్టపరిచినట్లు నేడిక్కడ వెల్లడింపబడింది.

బెర్లిన్ మీదకు సేనల్ని టాంకులిక్కి నడిపించాలని కొందరు ఉద్రిక్త పాశ్చాత్య సైనికాధికారులు మాట్లాడుతున్నట్లు కృశ్చేవ్ పేర్కొన్నాడు అయితే ఇది యుద్ధం కాదంటారా? రెండో పక్షానికి కూడా టాంకులు అంతకు మించిన ఆయుధాలు ఉన్నాయి, వాటినిఅవసరం వాడకుండాకూర్చోదు అని కృశ్చేవ్ తెలిపాడు.

తూర్పుజర్మనీ మీద దురాక్రమణ జరిగితే వార్తాసంధి పరతున్నింటిని రష్యా అమలు జరిపి తూర్పుజర్మనీతో కలిసి దాని సరిహద్దుల్ని రక్షిస్తుందని కృశ్చేవ్ ప్రకటించాడు.

పశ్చిమ బెర్లిన్‌కు స్వతంత్ర స్థాయి కల్పించాలన్న రష్యా ప్రతిపాదనను పశ్చిమ రాజ్యాలు అంగీకరించకపోతే ఇక ఆసమస్యపై సంప్రదింపులకు అవకాశమే లేదనికూడా అతడన్నాడు. బెర్లిన్ వ్యవహారంలో మాధ్యస్థం అమలు జరపడానికి పాశ్చాత్య దేశాలు అంగీకారమూ అక్కరదులే

ఆదేశాలు పరిమాండ్లు తెచ్చినా ఆగేది లేదు అని కృశ్చేవ్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

నేటి రాత్రి నేటి రాత్రి

సుప్రసిద్ధమైన జానపద చిత్రము.

జెమినీవారి,

బాలనాగమ్మ

నటవర్గము:- కాంచనమాల, పుష్పవల్లి, కమలాకొట్నీస్, డా॥ గోవిందరాజులు, సుబ్బారావు.

మినర్వా - సికింద్రాబాద్.

(Cima) ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

[శ్రీ కె. వి. రెడ్డి బి. యస్ సి ఆనర్సు సమర్పించు ఉత్తమ సాంఘికచిత్రము]

తారాగణం:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, రమణారెడ్డి.

దీపక్ మహల్ హైద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

రాజరాజేశ్వరి- వరంగల్.

17-12.58 సాయంత్రం 6 గం॥ లకు విడుదల.

18-12-58 నుంచి ప్రతిరోజూ మూడు ఆటలు గలవు: 2-30; 6 00; 9-30 గం॥

నవయుగ విడుదల.

ఆంధ్ర ప్రదేశ్ పశు ప్రదర్శనము

1959 జనవరి 24, 25 తారీఖులలో కరీంనగర్ పశుసంగాభివృద్ధి శాఖ ఆధ్వర్యమున జరుగును. ఐదువేల రూపాయల విలువగల బహుమతులు యివ్వబడును. పశువులు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, ప్రదర్శన పోటీలలో పాల్గొనవచ్చును. ఆవులకు, గేదెలకు పాల పోటీలు గలవు, ది 24-1-59 ఉదయం 8 గంటలవరకు పోటీలలో చేరుటకు వీలుండును. పాల పోటీల పశువులు మాత్రం 28 వ తారీఖు సాయంత్రము అవరణములో పాలు పితకవలయును. అన్ని వివరములు కరీంనగర్ వెటర్నరీ జిల్లాధికారిద్వారా తెలుసుకొనవచ్చును.

డిస్ట్రిక్టు వెటరినరి ఆఫీసర్,
కరీంనగర్.

పసందైన 12 వ సంయుక్త వారము
సంగీతావారి

ఇంటి గుట్టు

తారలు: సావిత్రి, ఎన్.టి. రామారావు, రేలంగి.

దిల్‌షాద్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికిందరాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-0 మరియు 9-30 గం॥

మార్కండేయ- వరంగల్.

రాధాకృష్ణ టాకీస్ - మహబూబ్‌నగర్:

(Trupix) భ్రమియా విడుదల.

డిశంబర్ 18 గురువారం నుండి గొప్ప విడుదల



ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా
Secunderabad, సికింద్రాబాద్.
ఫోన్: 6555.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.
ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.
రు. 3/50, 3/-, 1/80 & న. పై. 90/-
ఆదివారం ఉ॥ 10.0 గం॥ ప్రత్యేక ఆట.

నేటి రాత్రి — నేటి రాత్రి

అమియా చిత్రావారి

* డివెస్టిన్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె. ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

దర్శకత్వం: శక్తిసామంత్. — సంగీతం: ముకుల్ రాయ్.

రాయల్ లిబర్టి — మనోహర్

హైదరాబాదు — హైదరాబాదు — సికిందరాబాదు

నేడు 3 ఆటలు:- 3-30 6-30 మరియు 9-30 గం॥

(Trupix) శ్రీ రామ్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N.Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd the Golkonda Press Hyderabad (A. P.)

గ్రామ వార్తలు

చేనేత సహకార సంఘంనుండి నలుగురు గుమస్తాల తొలగింపు

సూర్యాపేట, డిసెం 12

సూర్యాపేట సహకారసంఘంనుండి పోకిందల జాజిరెడ్డిగూడెంలో ఒకవిక్రయశాల మిర్యాల గ్రామములో మరో విక్రయశాల ఉన్నాయి. ఈ పాపులలో గుమస్తాలు పది హేడుగురు గలరు.

ఈ మధ్య ఎన్నికలు అయిన తరువాత కొత్త కార్యవర్గం నవంబరు 8న పదవిలోకి వచ్చింది. నవంబరు 17న వర్కింగ్ కమిటీలో గుమస్తాలను తీసివేయుటకు తీర్మానం చేసుకున్నారట. దీనివల్ల యిప్పటికి నలుగురిని జమా నతులేని కారణం చూపెడుతూ తీసివేశారు.

కొంతమంది గుమస్తాలు అమ్మకము చేయు సందర్భమున తరుగు వచ్చినది. అట్టితరుగు రూపాయలు వారం రోజులలో చెల్లించవలయునని కార్యదర్శి ఆర్డరు జారీచేసినారు.

కేవలము ఉద్యోగములే జీవనమని నమ్ముకొన్న గుమస్తాలను అకస్మాత్తుగా పనినుండి తొలగించుటలో తిండిలేక వారి కుటుంబములు చాల బాధపడుతున్నప్పటికి నాయకులు యే మాత్రం గమనించుటలేదు.

కాళిదాసజయంతి

తాండూరు, డిసెంబర్ 12

తాండూరు స్థానిక వాచనాలయములో తహసీల్ పురుషోత్తమరాజు సర్పేనాగారి అధ్యక్షతనలో కవికుల చక్రవర్తి కాళిదాస మహాకవి జయంత్యుత్సవము జరుపబడెను. స్థానికఉన్నతోద్యోగులు, విద్యావంతులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉత్సవములో పాల్గొనిరి. స్థానికోన్నత పాఠశాల తెలుగు పండితులు "విద్వాన్" వీరభద్రశర్మ భారతీయ సాహిత్యాకాశములో కాళిదాస మహాకవి, కళలు తరగని పూర్ణ చంద్రుడై శాశ్వతంగా విరాజిల్లుచుండుననియు, నా మహాకవి సౌందర్యారాధన విశాల దృష్టి, సాంప్రదాయక గౌరవము దేశాభిమానము, మొదలైనఉత్తమాదర్శాలు సాహిత్యములోగర్భితములయియున్నవని అన్నారు.

ఔచిత్యదృష్టితో మహాకావ్యములమ రచించిన మహాకవి అర్హమైన తన కావ్యగత వాగ్విలాసముతో సమస్త ప్రజాహృదయములో శాశ్వతమయిన జాగృతి కలుగజేసిరి.

అధ్యక్షుడు ప్రసంగిస్తూ సంస్కృతం అపూర్వమైన భాషయనియు, దాని మాధుర్యమునుచవిచూడవలయుననిన సంస్కృత భాషాభ్యసనమొనర్చి తీరవలయుననియు, వచించి తమకీ సాహిత్య సభాధ్యక్షుపదవి లభింపజేసిన వాచనాలయ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెల్పిరి.

బాదేపల్లి, గ్రామ ప్రాథమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

బాదేపల్లి, డిసెం 12

ప్లానింగుమంత్రి శ్రీ వల్లూరి బసవరాజు 5-12-59 రోజున బాదేపల్లి బస్సుస్టాండు దగ్గర నూతనముగా కట్టబడిన ప్రాథమిక పాఠశాల భవనమునకు ప్రారంభోత్సవం చేశారు.

తర్వాత శ్రీ కె-జనార్దనరెడ్డి [ఎం-ఎల్-ఎ] అధ్యక్షతన పాఠశాల ఆవరణలో బహిరంగసభ జరుపబడెను. బహిరంగసభలో శ్రీ కొండాలక్ష్మణ్, శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త, శ్రీ మురళీధర్ రెడ్డి, శ్రీమతి శాంతాబాయి [శాసనసభ సభ్యులు], శ్రీ సుబ్రహ్మణ్యము, శ్రీ కె- రామచంద్రారెడ్డి, [శాసనమండలి సభ్యులు], శ్రీ పాగపుల్లారెడ్డి మరియు గ్రామ అధికారులు అనధికారులును పలువురు పాల్గొనిరి.

మంత్రి సభలో ఉపన్యసించుచు విద్యార్థులు క్రమశిక్షణతో మెలగవలయుననియు క్రమశిక్షణవల్ల కలుగు లాభములను విపులముగా తెలిపిరి. తర్వాత స్థానిక విద్యాకమిటీ మంత్రికి సన్మాన పత్రమును సమర్పించినది.

మండల సంఘాలు ప్రజాభిప్రాయవేదికలు కావాలి

సంస్థలోఉంటూ వెన్నుపోటు పొడిచేవారు వైదొలిగినా ఫర్వాలేదని శ్రీపి. రంగారెడ్డి ఉద్బోధ

(స్వ. వి.)

గుంటూరు, డిసెం 12

"కాంగ్రెసు సంస్థలో క్రమశిక్షణా రాహిత్యం పెరిగింది. దీనివల్లనే సంస్థకు బలం తగ్గుతున్నది. అభిప్రాయ భేదాలు అంటూ ఉండవచ్చు. ప్రజాస్వామ్య రాజ్యంలో అవి ఉండితీరాలి కూడా. కాని, వానిని సవరించుకొనటానికి ఒక విధానం ఉన్నది. ఒకపద్ధతి ఉన్నది. అంతేగాని విచ్చలవిడిగా వ్యవహరించటం భావ్యంగాదు. సంస్థలోఉంటూ రహస్యంగా వెన్నుపోటు పొడిచేవారు సంస్థనుండి వైదొలగినా ఫరవాలేదు అని అనే వాళ్ళలో నేనొకణ్ణి. ఎవరో కొద్దిమంది వైదొలగి సంతమాత్రానపోయిందేమీ లేదు. అలా జరిగినపుడే కాంగ్రెసు కార్యకర్తలు ఇంకా కష్టపడి ఉత్సాహంతో పని చేయాలి" అని పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో కాంగ్రెసు కార్యకర్తలనుద్బోధిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్య అధ్యక్షత వహించారు.

మందకొడిగాఉన్న కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింప చేయటానికి శ్రీ పి. రంగారెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నో పనులు చేస్తున్నారనీ, ప్రభుత్వం కాంగ్రెసువర్కర్లను గుర్తించటంలేదు అన్న సత్యాన్ని ప్రభుత్వ దృష్టికితెచ్చి, వర్కర్లకు ప్రభుత్వానికి మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందింప చేయటానికి ఆయన చాలా కృషిచేస్తున్నారని, ఇందుకు వారిని మనం అభినందింపవలసి ఉంటుందనీ సభాధ్యక్షులున్నారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లును స్వాగత వచనాలు పలికారు.

శ్రీ మాదాసు నాగయ్య (మండల కాంగ్రెసు అధ్యక్షులు) మాట్లాడుతూ, కాంగ్రెసు సభ్యత్వం చేర్పించే విషయంలో శాసన సభ్యులు కృషిచేయాలని అన్నారు. శ్రీ చేబ్రోలు హనుమయ్య (మునిసిపల్ కౌన్సిలరు) మాట్లాడుతూ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కాంగ్రెసుసంస్థ అభివృద్ధికోసం కష్టపడి పనిచేయాలని అన్నారు- శ్రీ కొత్త వెంకటేశ్వర్లు (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) మాట్లాడుతూ కాంగ్రెసు వర్కర్లలో నిరుత్సాహం తగ్గాలనీ అది తగ్గేందుకు మార్గాలు ఆలోచించాలనీ, కాంగ్రెసు వర్కర్లు కాంగ్రెసు కమిటీలుపై వారి చేత గుర్తింపబడాలనీ, మంత్రుల కార్యక్రమాల వివరాలు సరిగా కాంగ్రెసు కమిటీలకే తెలియని పరిస్థితులు ఏర్పడినవనీ, ఇవి తొలగింపబడాలనీ అన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాల నిమిత్తం లక్షలు ఖర్చుపెడుతున్నదనీ, కాని చెప్పుకోదగినంతగా పనులు జరగటంలేదని, చాల లోటుపాటు లుంటున్నవనీ అన్నారు.

శ్రీ జి ఆర్. కె. రెడ్డి మాట్లాడుతూ భూసంస్కరణలులాంటి అనేక విషయాలపై మండల కాంగ్రెసు సంఘాలే ముందుగా చర్చలుజరిపి, తమ అభిప్రాయాలను పైకి పంపుతుండాలనీ, అలాంటి పనులు కొంతవరకు కాంగ్రెసు సంస్థ పురోగమనానికి తోడ్పడగలవనీ అన్నారు.

సర్దార్ వడ్డూరి అప్పయ్య శ్రీ నవరం నాగేశ్వరరావు మరికొందరు మాట్లాడారు.

అనంతరం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"వారు ఏమీ పనిచేయటంలేదనీ వీరు ఏం పనిచేయటంలేదనీ ఫిర్యాదులు చేస్తున్నమాత్రంలోలాభంలేదు. మమ్మల్ని పైవారు గుర్తించటంలేదు అని అన్నందువలనగూడా ఏంప్రయోజనంలేదు. ఒకరిని అనటంకన్నా ముందు మనం మన పనులు మనంచేసుకుపోవాలి. మనం ముందుకుపోతుంటే ఇతరులు గూడా మనల్ని చూసి, కర్మేణా మనతోపాటు కార్యక్రమాలను అమలుజరుపుతారు. మనల్ని గౌరవించుతారు. పైగా ఇంకో విషయం. ఇతరుల లోటుపాటులు ఫలానా ఫలానా అని మీరు ఎలా చెబుతున్నారో, అలాగే వాటికి పరిష్కార మార్గాలు గూడా మీరే చూపించాలి. ఏది అయినా మీరు మాత్రం కలిసికట్టుగా నిలబడి, కాంగ్రెసు కార్యక్రమాలను అమలుజరుపుకుపోవాలి. అపుడు మన సమస్యలుగూడా పరిష్కారంకావటం వాస్తవం.

"ప్రభుత్వం శాసనాలుచేసేముందు గాని, ఏదైనా ఒక విధానం మీద చర్చలు జరిపేముందుగాని మీరు ఇక్కడ మీ సంఘాలలో కూలంకషంగా చర్చలుజరిపి పర్యవసానంగా వచ్చిన మీ అభిప్రాయాలను ఎ. పి. సి.సికి పంపండి. మీమండల కాంగ్రెస్ సంఘాలు బహ్వర్థమైన అభిప్రాయ వేదికలుగా తయారుకావాలి. పరిఅయిన విధంగా వ్యవహరించి మనం సరిఅయిన నాయకత్వాన్ని అందజేయాలి. లేకపోతే, మరొక పార్టీ క్రిందకు ప్రజలు పోవలసి వస్తుంది. ప్రజలకు కావల్సింది వారి సమస్యలు పరిష్కారం కావటమే. అవి ఎవరి వలన అయితే వారివైపు జేరుతారు ప్రజ. అంతేగాని వారికిపార్టీతోనిమిత్తం లేదు ఈ నగ్న సత్యం దృష్ట్యా కార్యకర్తలు-అంతేగాదు ప్రతి కాంగ్రెసు వాది-పనిచేయాలి.

"ప్రజలతో సాన్నిహిత్యం అలవరుచుకోవటానికి గాని, ప్రజలు మన సంస్థను, మనలను గుర్తించటానికిగాని మనం చేయవలసిన పనులు ఎన్నో ఉన్నవి-

'సెమినార్' (గోష్ఠి)లను కొన్నింటిని నగరంలోని పెద్దలతో పట్టణ కాంగ్రెసు సంఘంవారు తరుచు ఏర్పాటుచేసి మన సమస్యలను వారికి తెలియజేయటం వారి అభిప్రాయాలను మనం తెలిసికోవటంతర్వాతా ఒకరినొకరు అర్థచేసికోవటం జరగాలి గుంటూరువంటి ఈ మహానగరంలో అనేక రంగాలలో అరితేరిన పెద్దలు, విద్యా వేత్తలు, కాంగ్రెసులో బహ్వాండమైన అనుభవం సంపాదించినవారు అనేకులు ఉన్నారు- వారిని మీరు ఉపయోగించుకోవాలి- వారి సలహాలను, వారి సూచనలను మీరు తీసుకొంటూ ఉండాలి- ఇది చాలా అవసరం. దీనివలన ఎంతో ప్రయోజనం కూడా ఉన్నది"

శ్రీ కొత్త వెంకటేశ్వర్లు వందన సమర్పణతో కార్యకర్తల సభ సమాప్తమయింది.

మాన్ వానమామలై వరదాచార్యులవారికిసన్మానము

మహబూబ్‌నగర్, డిసెం 12

స్థానిక తూర్పుకమాన్ సమీపంలో నున్న శ్రీ సీతారామాంజనేయ గ్రంథాలయములో యీనెల 9 వ తేదిన శ్రీమాన్ వానమామలై వరదాచార్యులవారి సన్మాన సభ జరిగినది. ఈ సభకు ఉన్నత పాఠశాల తెలుగు పండితులు శ్రీ జయతీర్థాచార్యులుఅధ్యక్షత వహించారు.

శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి శ్రీ వరదాచార్యులను పరిచయము గావించిన తర్వాత ఆచార్యులవారు ప్రసంగిస్తూ భాగవతకర్తయగు పోతన జీవితముగూర్చి వివరిస్తూ ఆనాటికవులలో రాజులను యెదిరించిన సత్యాగ్రహి అని పేర్కొన్నారు. శృంగారరసంలో భక్తిరస ప్రాధాన్యమును చూపిన మహాకవి. అని పోతనను ఉగ్గడించి సౌందర్యమునకు రూపము వర్ణము ఎట్టిదో కవిత్వమునకుశబ్దము. భావము కూడా అట్టివే కావున పోతన తనకవిత్వములో శృంగార సౌందర్యములతో భక్తిరసాన్ని గుప్పించి చతుర్విధ పురుషార్థములను సాధించుకొన్న మహాతపస్వి అన్నారు. తాను రచించిన పోతన జీవితమను కావ్యములో ఆక్కడక్కడాపద్యములుచదివారు. తర్వాత శ్రీ రామానుజాచార్యులు శ్రీ యామునాచార్యులు శ్రీ రామ సుబ్బారాయ కవి ఆచార్యులవారిపైన రచించిన తమ తమ పద్యములు చదివారు. శ్రీ సీతారామాంజనేయ గ్రంథాలయ పక్షమున గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ బి. రాఘవేంద్రరావు నూటాపదహారు రూపాయలు పట్టు ఉత్తరీయముతో శ్రీ వరదాచార్యులవారిని సన్మానము గావించిరి. (స్వ. వి)

తర్వాత స్థానిక యువజనసంఘము పాఠశాల భవననిర్మాణమునకు మూలకారకుడైన శ్రీ కొత్తకేశవులు (స్థానిక మునిసిపల్ వైర్‌మన్)కు సన్మాన పత్రము యొసగి గౌరవించిరి.

శ్రీ కొత్తకేశవులు ధన్యవాదములతో సభ సమాప్తి అయెను.

సదుపాయపు తిరుగు ప్రయాణ టిక్కెట్లు

1928 క్రిస్టమస్ పండుగ సందర్భంగా

15-12-1958 నుంచి 5-1-1959 వరకు (పై రెండు తేదీలూ కలుపుకొని) ఐదుంటికి 150 మైళ్ళుగాని ఆపైనగాని దూరముగల స్టేషన్‌లకు విధించదగిన ఛార్జీలు అన్ని రైళ్ళయందు 1వ,2వ,3వ తరగతులకు, లోకలులోను, థ్రూ బుకింగ్‌లోనూ 1 3/4 (ఒకటిమున్నూపావుకాత) సింగిల్ జర్నీ రేటుతో కన్సెషనల్ రిటర్న్ జర్నీ టిక్కెట్లు జారీచేయబడును.

150 మైళ్ళకు తక్కువ దూరమునగల స్టేషన్‌లకు కూడా 150మైళ్ళ లెక్కప్రకారం ఈ కన్సెషన్ తిరుగు ప్రయాణం టిక్కెట్లు ఇవ్వబడును. అయితే రెండు సింగిల్ ఛార్జీలకంటె కన్సెషన్ తిరుగు ప్రయాణం రేట్లు తక్కువ అయి ఉన్నచో ఆ విధంగా ఇవ్వబడగలవు. టికెటు జారీచేసిన తేదీతో కలుపుకొని 15 రోజులలోపున తిరుగు ప్రయాణం ముగించు నియమంతో తిరుగు ప్రయాణపు టిక్కెట్లు ఇవ్వబడును. అడ్వాన్సుగా టిక్కెట్లు కొన్న పక్షమున ప్రయాణ ప్రారంభపు తేదీతో కలుపుకొని 15 రోజుల లోపున తిరుగు ప్రయాణం ముగించాలె. తిరుగు ప్రయాణంలో మధ్యన ఎక్కడను ప్రయాణం ఆపకూడదు. తొలి ప్రయాణంలో మాత్రమే సాధారణ సింగిల్ ప్రయాణపు టిక్కెట్టుదార్లకుగల నియమముల ప్రకారం ప్రయాణం ఆపుకొనవచ్చును.

సదుపాయపు తిరుగు ప్రయాణం టిక్కెట్లయొక్క తిరుగు ప్రయాణపు సగభాగము టికెట్‌లపై ప్రయాణ ప్రారంభమునకు పూర్వము ఈ క్రింద పేర్కొనబడిన ఏ పద్ధతి ప్రకారమైనను తేదీ వేయించుకోవాలి:-

(ఎ) బుకింగ్ విండోవద్ద బుకింగ్ క్లర్క్‌చేత తేదీని టికెట్‌పై ప్రెస్ చేయించుకొనుడు.

(బి) గేటువద్ద టిక్కెట్ కలెక్టర్ చేత సిరాతోగాని రంగుపెన్సిల్‌తోగాని.

(సి) ప్రయాణికునిచే స్వయముగా సిరాతోగాని రంగుపెన్సిల్‌తోగాని (తేదీ వేయబడాలి). తిరుగు ప్రయాణపు సగభాగం టికెట్లు పైవిధంగా తేదీ వేయబడనివి కలిగిఉన్న ప్రయాణికులు క్రింద విధించిన ప్రకారము ఛార్జీలకు లోనవుదురు.

(1) ప్రయాణించిన పూర్తిదూరమునకు రెండు సింగిల్ ప్రయాణముల ఛార్జీలకుగల తేడాయున్ను ఇదివరకే చెల్లింపబడియున్న సదుపాయపు ఛార్జియున్నూ-ఇదికాక.

ఐటమ్ (1) క్రింద పైన చెప్పబడిన ప్రకారం ఇవ్వదేలిన మొత్తంతో సమానముగా అదనపుఛార్జీ టిక్కెట్టు ఒక్కింటికి రు. 5 లకు తక్కువ కాకుండా (విధించబడుదురు) 8 ఏండ్లపైన 12 ఏండ్లలోపు వయస్సుగల పిల్లలకు సదుపాయపు ఛార్జీలో సగము వసూలు చేయబడును.

ఆయా స్టేషన్ మాస్టరుల నుండి పూర్తి వివరములు తెలుసుకోవచ్చును.

సెంట్రల్ మరియు వెస్ట్రన్ రైల్వేస్

ఆంధ్రప్రదేశ్ వార్తాపత్రికల ప్రదర్శనం

హైదరాబాద్, డిసెం 12

ఆంధ్రప్రదేశ్ వార్తాపత్రికల ప్రదర్శనం జనవరిమొదటివారంలో హైదరాబాదు నగరమందు ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజంశాఖ ఆధ్వర్యమున జరుపుటకు నిర్ణయించబడినది ఆంధ్రదేశంలోని వివిధ పత్రికల సంపాదకులు (దిన, వార, మాస,పక్ష తదితర పత్రికలు) రెండేసి ప్రతులు వెంటనే జర్నలిజం డిపార్టుమెంటు ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు చిరునామాకు పంపవలసిందిగా కోరబడుతున్నది. ఆంధ్రేతర రాష్ట్రాలలో తెలుగులో ప్రచురిస్తున్న పత్రికలుకూడా ఈ ప్రదర్శనలో ప్రదర్శింపబడగలవు.

లక్ష్మీదాస్ దీక్షావిరమణ

హైద్రాబాదు, డిసెం 12

హైదేవ్ ఉద్యోగులసంఘ ఉపాధ్యక్షులు పి. లక్ష్మీదాస్ తమ నిరశన దీక్షను గతసాయంత్రం విరమించారు.

వెంటనే కొనండి

అందమైన కాశ్మీర్ షావల్ మరియు 5 ఫాన్‌సెన్ కలములు

రు. 8/- మాత్రమే లభించును.

కేటలాగులకు నేడే వ్రాయండి:

Kashmir Silk House, (G.P) 35, Hamam Street, BOMBAY-1.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

నిజామాబాద్‌లోని పారిశ్రామిక శిక్షణ సంస్థ భవనాలు, నిర్మించుటకై..... హైద్రాబాద్ ప్రధాన కార్యస్థానంగా గల పి. డబ్ల్యు. డి. మెదక్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారి చే ది 8-1-1959 సాయంత్రం 3 గం॥ ల వరకు రిజిస్టరయిన కంట్రాక్టర్లు ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండి సీలు చేయబడిన టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు, అదేరోజు సాయంత్రం 3-30 గం॥ లకు తెరువబడును. టెండరు దార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం	వివరములు	వర్ణన
1.	కంట్రాక్టు పద్ధతి	... పూర్తి కంట్రాక్టు
2.	బయానా ధనం	... రూ. 5000
3.	అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	.. రూ. 5000
4.	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి ..	18 నెలలు.

ప్లానులు, స్పెసిఫికేషన్లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయము నుండి సెట్టు 1 కి అమ్మకం వన్నుతో సహా రూ. 15 = 30 రొక్కంగాచెల్లించి 22-12-1958 నుండి 2-1-1959 వరకు ఆఫీసు పనిచేయు ఏ రోజైనా పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
మెదక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాద్.

గుంటూరు 1 వ అడిషనల్ సబ్‌కోర్టులో

SC 332/58

గార్ల పాటి రామకృష్ణరావు-వాది.
మరియు
దుద్దుకూరు రామకృష్ణయ్య-ప్రతివాది.
సా॥ బూర్గుంపాడు.

వాది తరపున తెలియజేయునది యేమనగా:

యీ నెంబరులో వాది మీమీద ప్రొనోటునుబట్టి రు. 582.80 లకు దావా బాకీలుచేయగా మీకుగల ఆజ్ఞేపణల నిమిత్తము ది. 15-12-58 తేదీ పగలు 10 గంటలకు వాయిదా వేసినారు. గాన యిందు వల్ల తెలియజేయడమైనది.

గోళ్లమూడి నారాయణరావు
వాది తరపున అడ్వకేటు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
పరిశ్రమల శాఖ

4 వ అఖిల భారత చేతి వృత్తుల వారోత్సవాలు

1958 డిసెంబరు 13 వ తేదీ, శనివారం
సాయంత్రం 5 గంటలకు

ముకరంజాహిరోడ్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో

ప్రారంభోత్సవం

ప్రారంభకులు:

శ్రీ నీలం సంజీవరెడ్డి,
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి

అధ్యక్షులు:

శ్రీ ఎ. భగవంతరావు,
ధర్మాదాయ, లఘు కుటీర పరిశ్రమల శాఖామంత్రి

మీరంతా ప్రారంభోత్సవానికి హాజరై సభలో పాల్గొనాలని ప్రార్థన

1958 డిసెంబరు 20 తేదీ వరకు

ప్రతిరోజు సా॥ 4 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు

ప్రజలు ప్రదర్శనానికి వచ్చి చూడవచ్చు

నేటి రాత్రి — నేటి రాత్రి

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్లు, కుటుంబరావు, గిరిజ, సీత, సూర్యకాంతం.

రీగల్ ఖైరతాబాద్.

(Cima) పూర్ణ రిలీజ్.